నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 19, జనవరి 2023 16 పేజీలు



## లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో
# నేతలు





**శ్రీస్వామివారిని దర్శించుకున్న ముగ్గురు ముఖ్యమంత్రులు, ఒక మాజీ ముఖ్యమంత్రి**

**ఆలయ మర్యాదలు, పూర్ణకుంభంతో స్వాగతం**

**ఆలయ నిర్మాణం ఒక చారిత్రక అద్భుతమన్న నేతలు**

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు రెండు హెలీకాప్టర్లలో బుధవారం యాదగిరిగుట్టకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు ఢిల్లీ,కేరళ,పంజాబ్ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, పినరై విజయన్, భగవంత్‌సింగ్ మాన్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా తదితరులు ఉన్నారు. హైదరాబాద్ నుండి యాదగిరిగుట్టకు చేరుకున్న ముఖ్యమంత్రులు, ముఖ్యనేతల హెలీప్యాడ్ నుండి తొలుత ప్రెసిడెన్షియల్ సూట్‌కు చేరుకున్నారు.

2వపేజీలో...

## రైతులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి



16 లో..

*మునుగోడు, జనవరి 18 ప్రభాతవార్త*

భవిష్యత్‌కు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడం వలన అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారిణి సుచరిత అన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు నిలిచిన పాల సరఫరా

**లక్ష్యం దెబ్బతింటుందంటున్న లబ్ధిదారులు**

**పాల సరఫరాకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి**

**నడిగూడెం, జనవరి 18 ప్రభాతవార్త**

బాల బాలికలకు, గర్భవతులకు పౌష్టికాహారం అందించేందుకు భారత ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వాటాల ప్రకారం జీతం చెల్లిస్తున్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పాల సరఫరా నిలిచిపోయింది. మిగిలిన వస్తువులు సరఫరా చేస్తున్నప్పటికీ పాల సరఫరా నిలిచిపోవడంతో కేంద్రాల లక్ష్యం దెబ్బతింటుందని పలువురు పేర్కొంటున్నారు.



2 లో..





# లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నేతలు

మొదటి పేజీ తరువాయి...

### ఆలయంలో ప్రత్యేక పూజలు

అక్కడి నుంచి శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి ప్రధాన ఆలయానికి ముఖ్యమంత్రులు, ముఖ్య నేతలు చేరుకున్నారు. సీఎం కేసీఆర్‌కు, ముఖ్యఅతిథులుగా వచ్చిన ఇతర ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలకు ఆలయ, జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ విఫ్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి కుంకుమబొట్టు పెట్టి స్వాగతించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్య నేతలంతా ఆలయంలోకి ప్రవేశించగానే క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం ధ్వజస్థంభ ప్రదక్షిణ గావించారు. ఆలయ గర్భగుడిలో మూల విరాట్ స్వయంభూ శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహస్వామి సన్నిధిలో ప్రధాన అర్చకులు, వేద పండితులు సంకల్పం చెప్పి, సువర్ణ పుష్పాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. వారందరికీ హారతి, తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం అర్చకులు, వేద పండితులు మంత్రోచ్ఛరణలతో వేద ఆశీర్వచనం అందించారు. ముఖ్యఅతిథులకు ఆలయ అధికారులకు స్వామివారి విగ్రహాలను అందించి, శాలువాలతో సత్కరించారు.

### యాదగిరిగుట్ట ఆలయ పునఃనిర్మాణం గురించి వివరించిన సీఎం కేసీఆర్

శ్రీయాదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దర్శనం అనంతరం ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించిన సందర్భంలో స్థల పురాణాన్ని, ప్రాశస్త్యాన్ని సీఎం వారికి తెలిపారు. గతంలో ఈ ఆలయం ఉన్న ఫోటోలను, ప్రస్తుతం పునఃనిర్మాణం జరిగిన తర్వాత తీసిన ఫోటోలను ముఖ్యమంత్రి కేసీఆర్ సహచర సీఎంలు, ముఖ్యనేతలకు చూపిస్తూ, ఆలయ పునఃనిర్మాణం జరిపించిన తీరును వివరించారు. గతంలో యాదగిరిగుట్టపై ఆలయం కేవలం అర ఎకరం స్థలంలో మాత్రమే ఉండేదని, దానిని ఇప్పుడు నాలుగు ఎకరాల స్థలానికి విస్తరించి, అభివృద్ధి జరిపిన తీరును సీఎం కేసీఆర్ వారికి వివరించారు. సిమెంటు లేకుండా పూర్తిగా కృష్ణశిలతోపాటు, ఆలయ నిర్మాణానికి కావాల్సిన ఇతర స్టోన్స్‌ను దేశంలోని ఇతర ప్రాంతాల నుండి తెప్పించి, వివిధ రాష్ట్రాలోని నిపుణులైన స్తపతులతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు సీఎం కేసీఆర్ వారికి తెలిపారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూ కాంప్లెక్సును నిర్మించినట్లు, ఎస్కలేటర్లు, లిఫ్టులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆ తర్వాత వారు అద్దాల మంటపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆ తర్వాత విజటర్స్ బుక్‌లో ఆలయ గొప్పతనం గురించి అతిథులు తమ అభిప్రాయాన్ని నమోదు చేశారు. అనంతరం వారంతా శివాలయానికి చేరుకుని స్వామివారి పూజలో పాల్గొన్నారు. అర్చకులు వారికి ఆశీర్వచనంతోపాటు, తీర్థప్రసాదాలు అందించారు. యాదగిరిగుట్ట ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారిన ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ సింగ్ మాన్, యూపీ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌లు ప్రశంసించారు. అనంతరం వారంతా ఆలయం నుండి ప్రెసిడెన్సియల్ సూట్‌కు చేరుకున్నారు. సీఎం కేసీఆర్ ఆ సూట్ నుండి ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆలయాన్ని, టెంపుల్ సిటిని చూపించారు. అంతకుముందు కేరళ సీఎం పినరయి విజయన్, సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా ప్రెసిడెన్షియల్ సూట్ నుండి యాదగిరి లక్ష్మి నరసింహస్వామి ఆలయం, టెంపుల్ సిటీ, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం వారు హెలీపాడ్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీ కవిత, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, సీఎం సెక్రటరీ భూపాల్‌రెడ్డి, సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, ఈఓ గీతారెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, సీపీ దేవేంద్రసింగ్ చౌహాన్, ఆర్డీఓ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత యాదగిరి గుట్ట నుంచి వారందరూ రెండు హెలీకాప్టర్లలో ఖమ్మం బయలుదేరి వెళ్లారు. ఉదయం 11:15 నిమిషలకు యాదగిరిగుట్టకు చేరుకుని తిరిగి 12:50 నిమిషములకు బయలుదేరారు. ప్రముఖుల రాక సందర్భంగా పూర్తి స్తాయి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

### యాదాద్రిలో శ్రీ స్వామి వారికి లక్ష పుష్పార్చన

యాదాద్రి శ్రీలక్ష్మినరసింహస్వామి వారి క్షేత్రంలో బుధవారం ఏకాదశి ప్రత్యేకమైన రోజు పురస్కరించుకుని శ్రీ స్వామి, అమ్మవార్లకు లక్ష పుష్పార్చన నిర్వహించారు. ప్రధానాలయంలోని ఆలయ ముఖం మంటపంలో వివిధ రకాల పుష్పాలతో అర్చక స్వాములు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఈవో గీత, డీఈఓ దోర్బల భాస్కరశర్మ, సూపరిండెంట్ రఘు, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.





# క్రీడలతో మానసిక ఉల్లాసం, స్నేహబందం ఏర్పడుతుంది



**కొత్తగూడ జనవరి 18 ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ బందం ఏర్పడుతుందని గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌నాయక్,ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, జెడ్పీటీసీ పుష్పలత,ఏఎస్సై శోభారాణిలు అన్నారు. బుధవారం మండలంలోని గుంజేడు గ్రామపంచాయితీలో ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్,కబడ్డీ,షటిల్ క్రీడలను ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18,19,20 మూడు రోజులు జరుగుతాయని, క్రీడలు గ్రామస్థాయి నుండి అభివృద్ధి చెందుతాయని, క్రీడాకారులకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులకు ఏ ఎస్సై శోభారాణి టీషర్ట్స్‌ను సొంత ఖర్చులతో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్స్ అధ్యక్షులు వజ్జ సురేందర్, వెంకన్న, సూర్య, సుబాష్, సందీప్, యుగేందర్, శ్రీను, ఎంపీటీసీ పుష్పలతనరేందర్, పూజారి వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు నిలిచిన
# పాల సరఫరా

మొదటి పేజీ తరువాయి...



ఎంతో సమర్థవంతంగా కేంద్రాలను నిర్వహించాల్సి ఉంటుంది. రెండు మాసాలుగా పాల సరఫరా గర్భిణీలు, బాలింతలకు అందడం లేదు. భారత దేశంలో 1975లో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను ఈ కేంద్రాల్లో చేర్పించి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఉదయం స్నాక్స్, మద్యాహ్నం భోజనం, తిరిగి సాయంత్రం స్నాక్స్ చిన్నారులకు అందజేస్తారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల్లోపు చిన్నారులకు నెలకు ఒక బాలామృతం ప్యాకెట్‌ను పంపిణీ చేస్తారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల చిన్నారులకు నెలకు 16 గ్రుడ్లను ఇళ్లకు పంపిస్తారు. గర్భిణీలకు నెలలో 25 రోజులు గ్రుడ్లు పంపిణీ చేస్తారు. ఆదివారం మినహాయిస్తే మిగిలిన రోజులు గ్రుడ్లు అ ందజేస్తారు. చిన్నారులకు పౌష్టికాహార ం అందించడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రానికి తీసుకువచ్చి తిరిగి ఇంటికి పంపేందుకు అంగన్‌వాడీ టీచర్లతో పాటు ఆయాలను కూడా నియమించారు. ఒక్కొక్క అంగన్‌వాడీ టీచర్‌కు నెలకు రూ. 13 వేలు వేతనం చెల్లిస్తుంది. ఆయాకు రూ. 7800 వేతనం చెల్లిస్తారు. గర్భిణీలు, బాలింతలకు రోజు 200 మి.లీ పాలు పంపిణీ చేస్తారు. 2022 డిసెంబర్‌లో పూర్తిగా పాల సరఫరా నిలిచిపోయింది. ఈ ఏడాది జనవరిలో కూడా ఇంత వరకు పాలు సరఫరా చేయలేదు. ప్రస్తుతం గ్రుడ్లు, స్నాక్స్, పప్పు, మురుకులు తదితర ఆహార పదార్థాలను పంపిణీ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. పాలు సరఫరా చేసే కాంట్రాక్టు ముగిసిన నేపథ్యంలో పాల సరఫరా నిలిచిపోయిందని ఐసిడిఎస్ అధికారులు అంటున్నారు. కొత్త టెండర్ ఖరారు అయితే తప్ప పాలు సరఫరా జరిగే అవకాశం లేదని అధికారులు అంటున్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గర్భిణీలు, చిన్నారుల తల్లిదండ్రులు, ఐసిడిఎస్ అధికారులపై పాల సరఫరా విషయమై నిత్యం ప్రశ్నిస్తున్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో కూడా అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధులు తీసుకువస్తున్నారు. అయినప్పటికి కూడా ఇంత వరకు కొత్త టెండర్ ఖరారు కాకపోవడంతో పాల సరఫరాలో జాప్యం జరుగుతుంది. పాలలో ఎక్కువగా పోషక విలువలు ఉన్నందున సత్వర సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా అధికారులు కూడా పాల సరఫరాకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని పలువురు సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. పలుచోట్ల అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు పక్కా భవనాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న భవనాల్లో నిర్వహిస్తున్నారు. మరికొన్ని చోట్ల పాఠశాలల ఆవరణల్లోనే కేంద్రాలు నిర్వహిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు. పక్కా భవనాలు లేకపోవడంతో కేంద్రాలకు సరఫరా చేసే సామాగ్రిని భద్రపరచాలంటే కేంద్రాల నిర్వాహకులకు ఇబ్బంది కలుగుతుంది. పక్కా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

## కంటి వెలుగు పరీక్షా కేంద్రాలను
# పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ**

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 19వ తేది నుండి ప్రారంభమయ్యే కార్యక్రమానికి సంబంధించి హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు దామెర, ఆత్మకూరు కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంరద్శించి రిజిస్ట్రేషన్ దృష్టి పరీక్ష కేంద్రము, డాక్టర్ పరిశీలన, ఆటో రిఫ్రాక్టివ్ మీటర్లతో పరీక్ష, కళ్లద్దాల పంపిణి తదితర విభాగాలను సందర్శించి డాక్టర్లు, సిబ్బందితో ప్రతి విభాగంలో ఏమి చేస్తారో అడిగి తెలుసుకున్నారు. అవగాహన కోసం ప్రదర్శించిన బ్యానర్లు, స్టాండులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రతి రోజు 300 మందిని పరీక్షించాలని వచ్చిన వారికి ఇబ్బంది కలగకుండా పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు వాడే విధానాన్ని వివరించారు. రెండు చూపుల అద్దాలు అవసరమైన వారికి ఏడు నుంచి పది రోజులలో అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, స్పెషల్ అధికారి డిప్యూటి డైరెక్టర్ బీసీ సంక్షేమం శ్రీరామ్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎక్స్‌క్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి మాధవిలత, ప్రోగ్రాం అధికారి ప్రివోడింటిటి డా.లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నివేదన పాదయాత్రను విజయవంతం చేయాలి

**: మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్**

*యాచారం, జనవరి 18 (ప్రభాతవార్త)*

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పోరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి చేపట్టనున్న ప్రజా నివేదన పాదయాత్రకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ కర్నాటి రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి చేపట్టబోయే ప్రజా నివేదన పాదయాత్ర కార్యక్రమానికి సమావేశం పలు అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ నెల 22 నుండి నిర్వహించే కార్యక్రమానికి కావాల్సిన ఏర్పాట్లు, విధి విధానాలు, సమన్వయం తదితర అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో అందరికీ ఆమోదయోగ్యంగా క్రమశిక్షణతో కూడుకున్న వాలంటీర్లు అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, సర్పంచ్‌లు కంబాలపల్లి ఉదయశ్రీ, చిగురింత శ్రీనివాస్‌రెడ్డి, బండిమీద కృష్ణ, కంబాలపల్లి సంతోష పరమేష్, ఎంపిటిసి శారద శంకర్, వార్డు సభ్యులు బండి ఉమా అలెగ్జాండర్, తెలగమళ్ల అనిత రవీందర్, రాధిక శేఖర్, పావని శేఖర్, టిఆర్ఎస్ నాయకులు ఖాజా మొహ్మద్, మండల గోపాల్, పంది సుధాకర్, ముచ్చర్ల వెంకటయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

# హత్యాచార నిందితులపై వెంటనే

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

*పెద్దవూర, జనవరి 18 (ప్రభాతవార్త)*



అంగడిపేట హత్యాచార నిందితులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్ రజక, బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జోగు రమేష్ డిమాండ్ చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దివ్యను క్రూరంగా మృగాళ్లు హింసించి హత్యాచారం చేయడం సభ్య సమాజం తల దించుకునేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ చట్టాలు ప్రత్యేకంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండలా ధ్యక్షుడు ఈద వెంకటేష్ ముదిరాజ్, బిజెవైఎం మండలాధ్యక్షుడు కంభంపాటి రవి రజక, పిడిగం రామకృష్ణ ముదిరాజ్, పిడిగం వెంకటేశ్వర్లు ముదిరాజ్, ఈద వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

*మాడ్గులపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో బుధవారం ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ బహిరంగ సభకు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపు మేరకు మాడ్గులపల్లి మండల పరిధిలోని వదమూడు గ్రామాలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తమ సొంత వాహనాల్లో స్వచ్ఛందంగా వందలాది మంది తరలివెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రైతుబంధు సమితి అధ్యక్షుడు, తోపుచర్ల మాజీ సర్పంచ్ గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మాడ్గులపల్లి మండల ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్రం పట్ల వ్యవహరిస్తున్న పక్షపాత ధోరణిని ఎండగట్టేందుకు బిఆర్ఎస్ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపేందుకు బహిరంగ సభకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఖమ్మం సభకు ఢిల్లీ, పంజాబ్, కేరళ రాష్ట్రాలకు చెందిన ముఖ్య మంత్రులతో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌తో వామపక్ష పార్టీలకు చెందిన జాతీయ నాయకులు హాజరవు తున్నారన్నారు. రానున్న ఎన్ని కల్లో కేంద్రంలో బిజెపిని గద్దె దించేందుకు సమయం ఆసన్న మైందన్నారు. ఖమ్మం బహిరంగ సభకు తరలి వెళ్లిన వారిలో ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరెడ్ల అంజిరెడ్డి, నాయకులు వల్లెపు వీరన్న, వల్లపుదాసు రవి, బొజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

*కోదాడ టౌన్, జనవరి 18 (ప్రభాతవార్త)*



దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవార ం ఘనంగా నిర్వహించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పిడతల శ్రీనివాసరావులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎన్‌టిఆర్ చేసిన కృషి ఎన లేనిదన్నారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించిన గొప్ప నాయకుడు ఎన్‌టిఆర్ అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొండపు సతీష్, ఒరుగంటి ప్రభాకర్, నంబూరి సూర్యం, సామినేని నరేష్, ఉన్నం హనుమంతరావు, శోభన్‌బాబు, కోదాటి గురవయ్య, ఏటుకూరి నరేష్, రేవంత్‌రెడ్డి, హబీబ్, రామ్మోహన్, జనపనేని కృష్ణ, వేమూరి సురేష్, సాతులూరి గురవయ్య, కొండా సోమయ్య, కొల్లు సత్యనారాయణ, చాపల శ్రీను, కొత్తా రాంబాబు, ముండ్రా రవి, గద్దె మురళి, మైకు నాగులు, వట్టికూటి సైదయ్య, వివేకానంద, సూర్యతేజ, కోదాటి సీతారామయ్య గుంటుపల్లి శ్రీను, వనపర్తి నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన

## దుండగులను కఠినంగా శిక్షించాలి

**: మస్కు అరుణ**

*యాచారం, జనవరి 18 (ప్రభాతవార్త)*

నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం అంగడిపేటలో ఓ మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) జిల్లా ఉపాధ్యక్షురాలు మస్కు అరుణ పేర్కొన్నారు. బుధవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో మహిళలపై రోజు రోజుకు దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నాయనా న్నారు. ఎన్ని చట్టాలు చేసినా నిందితుల విషయంలో కఠినంగా ఉండాల్సిన ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నత వర్గాల వారిపై దాడులు జరిగితే ఒక రకమైన చర్యలు తీసుకునే ప్రభుత్వం పేదలపై అత్యాచారాలు జరిగితే మెతక వైఖరిని అవలంబిస్తున్నాయని ఆమె విమర్శించారు. అత్యాచారానికి పాల్పడిన శివ, దిలీప్, నరేష్‌లకు ఉరిశిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆమె హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల

## సమావేశాన్ని విజయవంతం చేయాలి

**: గౌరారం వెంకట్‌రెడ్డి**

*యాచారం, జనవరి 18 (ప్రభాతవార్త)*



నేడు ఉదయం 9 గంటలకు తొర్రూరు పార్టీ కార్యాలయంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌరారం వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## అందజేసిన బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి

*యాచారం, జనవరి 18 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన జపాల నర్సింహ కొన్ని రోజులుగా అనారోగ్యంతో భాధపడుతూ రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి బుధవారం భాదిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఒరుగంటి రాధిక శేఖర్, బండి ఉమారాణి అలెగ్జాండర్, మేకం శంకర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్, గ్రామస్తులు యంజాల యాదయ్య, గుండ్రపల్లి బుగ్గరాములు, కొండాపురం బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన

## డిప్యూటీ డిఎంహెచ్‌వో ధరణికుమార్

*యాచారం, జనవరి 18 (ప్రభాతవార్త)*

యాచారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో ధరణికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. పరీక్షలు కోరిన వారందరికీ సకాలంలో నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు, అది



కారులు అందరూ సహకరించాలని కోరారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయితీ కార్యదర్శి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేరళ రాష్ట్రాన్ని ప్రభుత్వం

## ఆదర్శంగా తీసుకోవాలి

*పాలకవీడు, జనవరి 18 (ప్రభాతవార్త)*

కేరళ రాష్ట్రం అవలంబిస్తున్న అభివృద్ధి పనులను తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు వామపక్షాల జాతీయ నాయకులను ఆహ్వానించిన కెసిఆర్ పరిపాలనలో కూడా వామపక్షాల భావజాలంతో కొనసాగాలని కోరారు. కేరళలో 14 రకాల రేషన్ సరుకులు అందిస్తున్నారని అలాగే తెలంగాణలో కూడా అందించాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఇవ్వాలన్నారు. 55 ఏళ్లు దాటిన వ్యవసాయ కార్మికులకు నెలకు రూ. 5 వేలు ఆసరా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఖమ్మం బహిరంగ సభ దేశ భవిష్యత్‌కు దిశానిర్దేశం

*కోదాడ రూరల్, జనవరి 18 (ప్రభాతవార్త)*

ఖమ్మం బీఆర్ఎస్ బహిరంగ సభ దేశ భవిష్యత్‌కు దిశా నిర్దేశం చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఖమ్మం భారీ బహిరంగ సభకు వేలాది మంది పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకత్వ లోపంతో కుదేలవుతున్న భారతదేశానికి బీఆర్ఎస్ పార్టీతో నాయకత్వ భరోసా ఇచ్చేందుకు సీఎం కెసిఆర్ శ్రీకారం చుడుతున్నారన్నారు. నేడు దేశ యావత్ ప్రజలు సీఎం కెసిఆర్ నాయకత్వంలో నడిచేందుకు సిద్ధం అయ్యారన్నారు. 14 ఏళ్ల పాటు తెలంగాణ కోసం పోరాడి కారణ జన్ముడైన సీఎం కెసిఆర్ మరోసారి దేశం కోసం వేస్తున్న మందడుగుకు జనం నీరాజనాలు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

*నడిగూడెం, జనవరి 18 (ప్రభాతవార్త)*



దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నడిగూడెం, బృందావనపురం గ్రామాల్లో బుధవార ం ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు దొంతగాని శ్రీనివాస్, దేవరంగుల వీరన్న ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎన్‌టిఆర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించిన గొప్ప నాయకుడు ఎన్‌టిఆర్ అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతయ్య, అచ్చయ్య, దుర్గారావు, ఖాసిం, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న చెరువు అలుగుతో రాకపోకలకు ఇబ్బంది

*నడిగూడెం, జనవరి 18 (ప్రభాతవార్త)*



మండలంలోని వల్లాపురం నుండి త్రిపురవరం వెళ్లే మార్గమధ్యంలో చెరువు అలుగు దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. నిత్యం ఈ అలుగు గుండా మండలంలోని వివిధ గ్రామాలకు, అనంతగిరి, కోదాడ, అమీనాబాద్ తదితర గ్రామాలకు కూడా వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ప్రధాన రహదారిపై అలుగు ఉండడంతో అది కాస్త దెబ్బతిన్న కారణంగా ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు పక్కనే చెరువు ఉంది. చెరువు నిండితే అలుగు పోయగా నీరు అలుగు గుండా ప్రవహిస్తుంది. నీటి ప్రవాహానికి క్రమక్రమంగా అలుగు దెబ్బతిన్నది. రాత్రి వేళల్లో స్వల్ప ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తెలియని వారు అలుగు వద్ద కింద పడిన సంఘటనలు ఉన్నాయి. అలుగు మరమ్మత్తులకై నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపామని ఆర్అండ్‌బి అధికారులు అంటున్నారు. నిధుల మంజూరులో జాప్యం జరుగుతుండడంతో రోజు రోజుకు ఇబ్బందులు పెరుగుతున్నాయి. సమస్యలు తీవ్ర స్థాయికి చేరక ముందే అలుగు మరమ్మత్తులు జరిపించాలని పలువురు కోరుతున్నారు.

## గ్రామీణ ప్రాంత దేవాలయాల అభివృద్ధికి కృషి

*అనంతగిరి, జనవరి 18 (ప్రభాతవార్త)*

గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల అభివృద్ధికి కత్తం చారిటబుల్ ట్రస్టు నిరంతరం కృషి చేస్తుందని కత్తం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఖానాపురం గ్రామంలోని కంఠ మహేశ్వరస్వామి దేవాలయానికి ఇచ్చిన హామీ మేరకు రూ. 65 వేలు అందజేశారు. అదే విధంగా దేవాలయ నిర్మాణంలో భాగంగా వినియోగించే గ్రానైట్‌కు అయ్యేటువంటి ఖర్చును సుమారు రూ. 50 వేల వరకు శ్రీకాంత్‌రెడ్డి సోదరుడు కత్తం కిరణ్‌రెడ్డి సమకూర్చినట్లు తెలిపారు. సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చును అందించేందుకు సిద్ధమైన కత్తం చారిటబుల్ ట్రస్టును వ్యవస్థాపకులు శ్రీకాంత్‌రెడ్డిని, కిరణ్‌రెడ్డిని గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ స్థల దాత గ్రంధి రామారావు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

*మునగాల, జనవరి 18 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో బుధవారం సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరాలు మారిన తరగని అభిమానాన్ని చూరగొన్న మహనీయుడు, మహానుభావుడు అని, బడుగు బలహీనవర్గాలకు రాజకీయ ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింపజేసిన యుగపురుషుడు అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో కనమర్లపూడి శ్రీనివాసరావు, బొమ్మ చిన్న వెంకన్న, కారంగుల సైదులు, బారి లక్ష్మయ్య, చెర్వుపల్లి శ్రీనివాస్, లింగయ్య, అల్లి చిన్న రామయ్య, వీరబోయిన శ్రీను, వీరస్వామి, సాయి, అంజయ్య, పిచ్చయ్య, నాగరాజు, కోటయ్య, వీరయ్య, నర్సయ్య, నవీన్, ఎన్‌టిఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖానాపురంలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

*అనంతగిరి, జనవరి 18 (ప్రభాతవార్త)*



టిడిపి వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని బుధవారం మండల పరిధిలోని ఖానాపురంలో టిడిపి గ్రామశాఖ అధ్యక్షుడు గింజుపల్లి జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తరాలు మారిన తరగని అభిమానాన్ని చూరగొన్న మహనీయుడు, మహానుభావుడు అని, బడుగు బలహీనవర్గాలకు రాజకీయ ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింపజేసిన యుగపురుషుడు అన్నారు. టిడిపి తెలంగాణ వ్యాప్తంగా బలోపేతం అవుతుందని, దీనికి ఖమ్మం బహిరంగ సభ నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు, సిద్దేపల్లి బాబు, శీలం నాగేంద్రబాబు, ఎలుగూరి భాస్కర్, తోకల ఉపేందర్, నాగేంద్రబాబు, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, నెక్కంటి శ్రీను, సిద్ధపల్లి శ్రీనివాసరావు, కనగాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, జనవరి 18 (ప్రభాతవార్త)*



మండలంలో నేటి నుండి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఎడిఈ వాసు కోరారు. బుధవారం మండలంలోని వల్లాపురం గ్రామంలో కంటి వెలుగు ప్రారంభోత్సవ ప్రదేశాలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. ఏర్పాట్లను పర్యవేక్షించారు. వల్లాపురంలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అంధత్వ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు యర్రయ్య, జగదీప్, వైద్యాధికారులు లక్ష్మీప్రసన్న, అనిత, కళావతి, విజయ్‌కుమార్, నమత, విజయ, రమాదేవి, అనిల్ పాల్గొన్నారు.

## మండల ఫోటో, వీడియోగ్రాఫర్ల నూతన అధ్యక్ష ఎన్నికలు

*కోదాడ టౌన్, జనవరి 18 (ప్రభాతవార్త)*



మండల ఫోటో వీడియోగ్రాఫర్ల సమావేశం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేశారు. బొమ్మల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు లాలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన అధ్యక్షుడిగా పిల్లుట్ల వెంకట్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం సంఘాన్ని బలోపేతం చేస్తూ అందరినీ కలుపుకుపోతే సంఘం అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అదే విధంగా ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా స్కీమ్‌లో చేరి జిల్లా రాష్ట్ర సంఘాలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బిఆర్ఎస్ సభకు తరలిన నాయకులు

*నడిగూడెం, జనవరి 18 (ప్రభాతవార్త)*

మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ సభకు తరలివెళ్లారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి పార్టీ శ్రేణులు ర్యాలీ చేపట్టి నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ఖమ్మం సభకు ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. స్వచ్ఛంధంగా తరలివెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, టిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బిఆర్ఎస్ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

*మట్టంపల్లి జనవరి 18 ప్రభాతవార్త*



టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా మార్చిన అనంతరం ఖమ్మంలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ సమర శంఖారావం సభకుమండలవ్యాప్తంగా బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, జడ్‌పిటిసి బాణోతు జగన్ నాయక్, ఎంపిపి ముడావత్ పార్వతి కొండానాయక్, మండల పార్టీ అధ్య క్షుడు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్ శ్రేణులు మండలకేంద్రానికి చేరుకొని అక్కడ నుండి ఖమ్మం సభకు తరలి వెళ్లారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి జనవరి 18 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చ కులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికా రి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనార్టీ కార్పోరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 18 ప్రభాతవార్త*



సంస్థాన్ నారాయణపురం మండంలో మైనార్టీ కార్పోరేషన్ లోను కోసం దర ఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు, ఎంపిఓ కె.నర్సిహారావు, ఎపిఎం యాదయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎన్.పుష్పలత తదితరులున్నారు.

## నేడు జిల్లా వయోజనుల సమావేశం

*బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల కేంద్రంలోని ఫేమస్ పంక్షన్ హాల్‌లో ఈ నెల 19న ఉదయం 10.30లకు సిటిజెన్స్ అస్సోసియేషన్ ఆద్వర్యంలో జిల్లా వయోదికుల సమావేశాన్ని నిర్వహిస్తున్న సినియర్ సిటిజెన్ జిల్లా ఉపాధ్యక్షులు నూలి విజయమనోహర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం అనంతరం వయోవృద్దులకు మధ్యాహ్నా భోజనం ఉంటుందని ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్థంతి వేడుకలు

*మట్టంపల్లి జనవరి 18 ప్రభాతవార్త*



మండలవ్యాప్త ంగా మాజీ ముఖ్యమంత్రి బిసిల అభు య్నతికి నిరంతరం కృషి చేసిన మహానీయడు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలో ని వివిధ గ్రామాలలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చౌటపల్లి గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మాళోతు నాగునాయక్ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగాం నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ య్కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి వరకు కొందరి చేతుల్లోనే ఉన్న అధికారాన్ని అందరికీ చేరువ చేసిన మహానాయకుడు నందమూరి తారక రామారావు అని, ఎన్‌టిఆర్ రాజకీయంగా, సినీ రంగంపరంగా నిరు పేద ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచాడని వారన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కుంభం

*బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జంపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన బైరి వెంక టేశం కుటుంబాన్ని బుధవారం డిసిసి అద్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సురకంటి సత్తిరెడ్డి, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, పంజాల పెంటయ్య, నాగరాజు, రాములు తదితరులున్నారు.

## భారీగా తరలిన టిఆర్ఎస్ నాయకులు

*మునగాల, జనవరి 18 ప్రభాతవార్త*

ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ బహిరంగ సభకు మండలం నుండి టిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ చేస్తున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలతో బహిరంగ సభకు తరలివెళ్లారన్నారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు భారీ సంఖ్యలో తరలించినట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలే సభ విజయవంతానికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల ఉపేందర్, టిఆర్ఎస్ నాయకులు యుగంధర్‌రెడ్డి, ఉడుం కృష్ణ, గండు అంజయ్య, నాగయ్య, రామాంజి, వహీద్, రవి, కాంతయ్య, మైసయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కంటి వెలుగు ప్రారంభం

*అనంతగిరి, జనవరి 18 ప్రభాతవార్త*

మండలంలో రెండవ విడత కంటి వెలుగు కార య్క్రమాన్ని నేటి నుండి ప్రారంభిస్తున్నట్లు వైద్యాధికారి రంజిత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కంటి సంబంధిత వ్యాధులు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. మండల వ్యాప్తంగా సుమారు 100 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తామని, అవసరమైన వాటికి కంటి అద్దాలను తక్షణమే అందజేస్తామన్నారు. మందులు, చికిత్స అందించి అవసరమైతే శస్త్ర చికిత్సలకు రిఫర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉపేందర్, కృష్ణవేణి, యాతాకుల మధుబాబు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

*నిడమనూరు, జనవరి 18 ప్రభాతవార్త*



దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ముప్వా అరుణ్‌కుమార్ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవార్గల అభ్యున్నతికి ఎన్‌టిఆర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించిన గొప్ప నాయకుడు ఎన్‌టిఆర్ అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉడుత్తూరు నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మంద తిరుపతయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఉన్నపెద్ద నారాయణ, విజయరావు, రావెళ్ల భాస్కర్, పగిడిమర్రి ఎల్లయ్య, మండలి నాగేందర్, జిల్లపల్లి ఉపేందర్, సైదయ్య, పాతనబోయిన జైదయ్య, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ నాయకులు

*మోతె, జనవరి 18 ప్రభాతవార్త*



ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ ఆవిరా ్భవ తొలి బహిరంగ సభకు బుధవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు పలు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఖమ్మం భారీ బహిరంగ సభలో దేశ ప్రజలంతా సీఎం కెసిఆర్ వైపు చూస్తున్నారన్నారు. ఖమ్మం బహిరంగ సభ దేశ ప్రగతి కోస మన్నారరు. సూర్యాపేట - ఖమ్మం జాతీయ రహదారిపై వాహనాల రాక పోకలతో సందడి నెలకొంది. సభకు వెళ్లిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీధర్‌రెడ్డి, మిక్కిలినేని సతీష్, యూత్ అధ్యక్షుడు జానీపాషా, గుల్ల శ్రీను, ఆర్‌కె నాయక్, మల్లిఖార్జున్, సతీష్, గుండాల వీరస్వామి, నూకల మధుసూదన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యాలయానికి కుర్చీల బహుకరణ

*మోతె, జనవరి 18 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి మండల పరిధిలోని ఉర్లు గొండ గ్రామానికి చెందిన కె. మల్లిఖార్జున్ బుధవారం రూ. 10 వేలు విలువ గల కుర్చీలను బహుకరించారు. స్వంత ఖర్చులతో మల్లిఖార్జున్ తహ సీల్దార్ కార్యాలయానికి కుర్చీలు బహుకరించడం పట్ల తహసీల్దార్ యాద గిరి, సిబ్బందిని మల్లిఖార్జున్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరె కె నాయక్, సీతారాములు, రామ్మూర్తి, వేణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు స్కూల్ పేరును మార్చొద్దంటూ ఆందోళన



***డిండి, జనవరి 18 ప్రభాతవార్త***

కందుకూరు స్కూల్ పేరు మార్చితే మేమే మూకుమ్మడిగా పాఠశాల నుండి టీసిలు తీసుకోని వెళ్తామని డిండి మండలంలోని కందుకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు బుధవారం పాఠశాల వద్ద బైఠాయించారు. వివరాల్లోకి వెళ్తే నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు అనంతరం ఉమ్మడి కందుకూరు గ్రామ పంచాయతీలో నుండి శాంతిగూడెం, నిజాంనగర్ గ్రామపంచాయతీలో ఏర్పడ్డాయి. గతంలో 1990 నుండి పాఠశాల కందుకూరు గ్రామంతో ముడిపడి ఉండి ఈ



పాఠశాల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే రామశర్మ మరి కొంతమంది గ్రామ పెద్దల సమక్షంలో నాడు స్వచ్ఛందంగా స్థలాన్ని ఏర్పాట్లను అందించి పాఠశాల ఏర్పాటు చేయగా జిల్లా పరిషత్ హై స్కూల్ కందుకూరుగా ఎప్పటికీ కొనసాగుతుంది మీ హై స్కూల్లో చదివిన ఎంతోమంది ప్రయోజకులై ఉద్యోగరీత్యా స్థిరపడి ప్రజాప్రతినిధులుగా పనిచేస్తున్న ఎంతోమంది ఉన్నటువంటి కందుకూరు పాఠశాల గ్రామపంచాయతీల ఏర్పాట అనంతరం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన గ్రామాలకు సంబంధించిన హద్దుల పేరుతో ఏకపక్షంగా అధికారులు సర్వే నిర్వహించి కందుకూరు హై స్కూల్ శాంతి గూడానికి గ్రామానికి కేటాయించారు. అధికారికంగా ప్రభుత్వానికి సంబంధించిన విద్యాధికారులు పాఠశాల కందుకూరు హైస్కూల్గా ఉన్నటువంటి పాఠశాలను శాంతిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్గా మార్చాలని జిల్లా విద్యాధికారి నుండి ఇటీవల పాఠశాలకు, సర్పంచ్ గారికి రాతపూర్వకంగా అధికారులు పంపించడంతో సెలవుల అనంతరం బుధవారం పాఠశాలను తెరిచిన ప్రధానోపాధ్యాయులు సంతోష్‌రెడ్డికి గ్రామ పోస్టుమాన్ జిల్లా విద్యాధికారి నుండి వచ్చినటువంటి లెటర్ ను సంతోష్‌రెడ్డికి అందిం చగా అందులో ఉన్న సమాచారాన్ని పాఠశాల పేరు మార్పుకు సంబంధించి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గ్రామానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు తల్లిదండ్రులకు తెలుపగా ఒక్క సారిగా విద్యార్థులకు సమాచారం తెలియడంతో ముకమ్మదిగా బయటనుంచి స్కూలు ఎదుట ధర్నా నిర్వహించి గ్రామ పెద్దల తల్లిదండ్రుల సహకారంతో స్కూలుకు స్వచ్ఛందంగా తాళం వేసి నిరసన తెలిపారు. కందుకూరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ కందుకూరు గ్రామంగానే ఉండాలని గ్రామానికి పాఠశాలను మార్చి పాఠశాల నేమ్ బోర్డును శాంతి కూడా మార్చితే మూకుమ్మడిగా టీసీలు తీసుకొని వెళ్ళిపోతామని విద్యార్థులు తెలిపారు స్థానిక సర్పంచ్ వాన మౌనిక నరేందర్ రెడ్డి ఎంపిటిసి ఉప్పుగంటి శ్రీదేవి ప్రశాంత్ రావు ఎస్ఎంసి చైర్మన్ వెంకటయ్య గ్రామ యువకులు పెద్దల సహకారంతో పాఠశాలకు వెళ్లి ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది జీవితాలను తీర్చిదిద్దిన కందుకూరు హైస్కూల్ను శాంతిగూడెం హైస్కూల్ గా మార్చేందుకు వీలులేదని, 3000 జనాభా కలిగి కందుకూరు గ్రామానికి కేవలం అర కిలోమీటర్ దూరంలో వున్న కందుకూరు జిఖఉళీ పెరుమార్చి పాఠశాల నుండి 3కిలోమీటర్లు వున్న శాంతి గూడం పేరును పెడతామనడం ఇంతకన్నా దుర్మార్గం మరొకటి లేదని, రెండు గ్రామాలమధ్య సరిహద్దులను నిర్ణయించేటప్పుడు పాటించాలసిన నియమాలను పాటించకుండా అసంబద్ధ0గా హద్దులు నిర్ణయించి ప్రజాప్రతినిధులుగా ఉన్నతాధి కారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేశామని, ఎవరు పట్టించుకోకపోవడంతోనే విద్యార్థులు స్కూల్ కోసం ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ప్రజా ప్రతినిధులుగా మా వంతు కర్తవ్యంగా మా ఊరికి సంబంధించిన పాఠశాలను దక్కించుకోవడం కై ఎంతటి ఉద్యమాలకైనా సిద్ధపడతామని సర్పంచ్ మౌనిక నరేందర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీదేవి ప్రశాంత్ రావు తెలిపారు. పాఠశాల పేరును మార్చే ప్రసక్తే లేదని హద్దులకు సంబంధించి భూముల సమస్యలు కూడా ఉన్నాయని వాటికి పరిష్కారం అధికారులు రిసర్వ్ చేసి చూపాలి తప్ప పాఠశాలను శాంతిగూడెంకు మార్చే వీలులేదని జిల్లా పరిషత్ హై స్కూల్ కందుకూరు గానే ఉండాలని లేని యెడల ఎంపిటిసి పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని శ్రీదేవి ప్రశాంత్ రావు తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు కందుకూరు పాఠశాల పేరు మార్చితే ఊరుకునేది లేదని ఎన్ని రోజులైనా న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులు కలిసి ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాలకు తాళం వేసి ఉపాధ్యాయులను బయటకు పంపించారు ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామ పెద్దలు టిఆర్ఎస్ బిజెపి సిపిఐ కాంగ్రెస్పార్టీల నాయకులతో పాటు యువకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాలివ్వాలంటూ బిజెపి ధర్నా

***డిండి, జనవరి 18 ప్రభాతవార్త***



డిండి మండలకేంద్రంలోగల ఐ.బి. భూముల విషయమై రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో బుధవారం డిండి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఎ.టి.కృష్ణ మాట్లాడుతూ జాతీయ బిసి కమిషన్‌కు సుమారు 50 సర్వే నంబర్లు పట్టా భూములుగా రెవిన్యూ అధికారులు ధృవీకరించి, ఇప్పుడు పట్టాలు ఇవ్వమంటే రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.విడుదల చేయాలంటూ ద్వంద్వ వైఖరిని అవలంభిస్తున్నారని పేర్కొన్నారు. డిండి ఐబి భూముల విషయమై దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పక్షపాత వైఖరిని విడనాడి రైతులకు పట్టాలు వెంటనే ఇచ్చేలా చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతులను ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో డిండి ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ, ఎస్.ఆర్.శ్రీనివాసచారి,ఎలకుర్తి జైపాల్. నల్లగన్తుల వెంకటయ్య. పులిజాల రమేష్. పురుషోత్తం, గాయాల రాఘవ, వావిళ్ళ అంజియాదవ్, దండేత్కర్ శ్రీనివాస్, సాయిగౌడ్, అమృత్, నోముల సాయి, సందీప్, అంజి, రాకెష్ గౌడ్, జింక, అర్జున్, సురేష్, కార్తీకు, అజై, ప్రవీణ్, చెందు, రైతులు పాల్గొన్నారు.

## టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

***మోతె, జనవరి 18 ప్రభాతవార్త***



టిడిపి పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బయ్యా నారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎన్‌టిఆర్ వర్ధంతి సభ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తెలుగు రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారని, పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. అనంతరం మామిళ్లగూడెంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొండపు సతీష్, నంబూరు సూర్యం, ఓరుగంటి ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు గుడిపూడి వెంకటరమణ, జిల్లా అధికార ప్రతినిధి దోసపాటి రాములు, జిల్లా నాయకులు కోడె వాసు, నాయకులు నాగిరెడ్డి, గిరిబాబు, నూకల అప్పిరెడ్డి, కటికం రాములు, అంబాల వీరస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు మొక్క వీరబాబు, కొప్పుల వెంకటనారాయణ, కార్యదర్శి వీరన్న, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు ఖమ్మంపాటి శ్రీనివాస్, అర్వపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బిఆర్ఎస్ సభకు బయలుదేరిన తుర్కపల్లి నాయకులు

***తుర్కపల్లి ప్రభాతవార్త:***



ఖమ్మంలో జరుగుతున్న బిఆర్ఎస్ సభకు తుర్కపల్లి మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు బుధవారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బిక్కు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, కో ఆప్షన్ రహమత్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నంపురెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచులు పోగుల ఆంజనేయులు, ఇమ్మడి మల్లప్ప, వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, నాయకులు భూక్య రవీందర్ నాయక్, గట్టు తేజస్వి నిఖిల్, సాగర్ల పరమేష్ యాదవ్, బద్దు నాయక్, చాడ కరుణాకర్‌రెడ్డి, ఏషాబోయిన రాజయ్య, నల్ల శ్రీకాంత్, భాస్కర్ నాయక్, సుంకరి సెట్టయ్య, బోయిని సత్తయ్య, పాంగల కృష్ణయ్య, మాడిశెట్టి సురేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

***తుర్కపల్లి ప్రభాతవార్త:***



కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప బుధవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం గురువారం ములకలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆరూర్, వెంకటాపురం రెండు గ్రామల మధ్య భూవివాదాన్ని పరిష్కరించాలి

***వలిగొండ ప్రభాతవార్త:***



మండలంలోని ఆరూర్ వెంకటాపురం గ్రామాల మధ్య ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం మచ్చగిరి లక్ష్మినర్సింహా స్వామి దేవస్థాన పరిదిలోని సర్వే నెంబర్ 409 భూవివాదం గత కొంత కాలం నుండి రెండు గ్రామాల మధ్య జరుగు తుంది. బుధవారం ఆరూర్ గ్రామ అకిలపక్షం ఆధ్వర్యంలో తహాసీల్దార్ గణేష్‌నాయక్‌కు భూసమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు జక్కిడి శ్రీనివాస్, బత్తిని నాగేష్, ఆవుల చంద్రకళ, బుర్ర నిర్మల, బాశాని అనివాస్, బండారు నర్సింహారెడ్డి, కసిరబోయిన లింగాయ్య, పొలెపాక యాదయ్య, జక్కిడి నర్సింహారెడ్డి, పెద్దిటి రంగారెడ్డి, ఆవుల బిక్షం, ఎలిమినేటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్లూరి రామనర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి చైర్మన్ గుత్తా

***పాలకవీడు, జనవరి 18 ప్రభాతవార్త***

మండల పరిధిలోని గుడుగుంట్లపాలెం గ్రామానికి చెందిన పుట్లూరి రామ నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం దశదినకర్మ సందర్భంగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల జడ్పీటీసి, ఎంపిపిలు లలిత హతిరాం, నందిని రవితేజ, గుడిపాటి సైదులు, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, జనవరి 18 ప్రభాతవార్త*

టిటిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను స్థానిక టిఎంఆర్ స్మారక భవన్‌లో మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఆరుట్ల యాదయ్య కుటుంబానికి సమకూర్చిన రూ.50 వేల నగదును టిడిపి మండల అధ్యక్షులు ఎండి.హన్నుబాయి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బొంగు బాద్‌షా, సీనియర్ నాయకులు గుమ్మడి అంజిరెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, సిలివేరు నర్సింహా, మారగోని అశోక్‌గౌడ్, ఎండి.వహీద్, పోలోజు గోవిందచారి, వర్కాల వెంకటేశం, చిర్రగోని భిక్షపతి, గౌలికార్ ప్రభాకర్, కొయ్యడ



నర్సింహా, చెరుకు అశోక్‌గౌడ్, బి.గణేష్, నూనె వెంకటేశం, ఎలుకరాజు రంగయ్య, గట్టు లింగస్వామి, తడక కోటేశ్వర్ తదితరులున్నారు.

## నిశీధి సినిమాకు క్లాప్స్ కొట్టి ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పింగల్‌రెడ్డి

*బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త*



హీరోయిన్లు సలోని, అనన్య నాగళ్ల ప్రధాన తారాగణంగా, హీరోగా ధనుష్‌లతో డైరెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్మాత రవి నిర్మిస్తున్న నూతన చలనచిత్రం నిశీధి సినిమాను క్లాప్ కొట్టి బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి ఫీల్‌తో, యూత్ ఫుల్ ఎంటర్టైనర్ ఉన్న అశాలను తీసుకుని తెరకెక్కిస్తున్నత్న యూనిట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచు ఎండి.దస్తగిరి, నిర్మాత, అసిస్టెంట్ డైరెక్టర్ పొట్ట అంజి, మహాదేవపురం సర్పంచు వేణుగోపాల్, యువజన విభాగం మండల అధ్యక్షులు ఎలుగల నరేందర్, బొర్ర వెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వీరునాయక్, కుమార్, సోమ శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌గౌడ్ తదితరులున్నారు.

## తమ్మరలో ఎన్టిఆర్ వర్ధంతి

*కోదాడ రూరల్, జనవరి 18 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని తమ్మరబండపాలెంలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని బుధవారం వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టిఆర్ విగ్రహానికి పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరాలు మారిన తరగని అభిమానాన్ని చూరగొన్న మహనీయుడు, మహనుభావుడు అని, బడుగు బలహీనవర్గాలకు రాజకీయ ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింపజేసిన యుగపురుషుడు అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి సూర్యం, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, తొండపు సతీష్, కనగాల రాధాకృష్ణ, కోదాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

*బీబీనగర్, జనవరి 18 ప్రభాతవార్త*



ఖమ్మంలో భారత రాష్ట్ర సమితి భారీ బహిరంగ సభకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీబీనగర్ మండలం నుంచి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తాల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ కార్యక్రమంలో ఎండి.అక్బర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, సర్పంచులు బరమావత్ బుచ్చాలు నాయక్, పసులాది శ్రీనివాస్, బానోతు మహేష్, శ్రీనివాస్, ముడావత్ వీరు నాయక్, ఉప సర్పంచు ఎండి.దస్తగిరి, ఎలుగల నరేందర్, బొర్ర వెంకటరెడ్డి, మంచాల కుమార్ తదితరులున్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 18 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకల సందర్భంగా బుధవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ మాట్లాడుతూ పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మహనేత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా ప్రస్తుతించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముత్యాల విజయ్‌కుమార్, సామ రాంరెడ్డి, గోపరాజు భిక్షం, సత్తయ్య, మాధవ్, లక్ష్మన్, రాము, గోపాల్, లాలు, నరిసంహా, జంగయ్య, బజారు, వెంకటేశం తదితరులున్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

*అనంతగిరి, జనవరి 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల పక్కన గల ఖాళీ స్థలంలో అక్రమంగా పేకాట ఆడుతున్న ఆరుగురిని విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఇంచార్జి ఎస్ఐ అయిలయ్య తెలిపారు. వారి వద్ద నుండి రూ. 510 నగదు, పేకాటను నమోదు చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఉచిత పశువైద్య శిబిరం

*కోదాడ రూరల్, జనవరి 18 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో బుధవారం జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం, గర ప్రకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి డి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతు హింస నివారణలో భాగంగా పౌరులు వీధులలో తిరిగే కుక్కలు, పిల్లులు, ఆవులు తదితరుల జంతువుల పట్ల కరుణతో వ్యవహరించాలని, వాటికి ఆహారం, తాగునీరు అందించాలని వాటిని హింసకు గురి చేయరాదన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయించాలని కోరారు. పశువులు, ఇతర జంతువులు, పక్షులు రవాణా చేయునప్పుడు తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలను పాటించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చికిత్స శిబిరంలో 60 పశువులకు గర ప్రకోశ వ్యాధులకు చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగేంద్రబాబు, సురేంద్ర, నాగేంద్రబాబు, పశు వైద్య సిబ్బంది సాయి, గోపాలమిత్రలు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ రాజు జన్మదిన వేడుకలు


*చౌటుప్పల్, జనవరి 18 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఆయన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, ఆలె నాగరాజు, సుల్తాన్ రాజు, గోపగోని లక్ష్మణ్, ఎండి.బాబా షరీఫ్, బత్తుల స్వామి, అంతటి బాలరాజు, తాడూరి పరమేష్, మున్సిపల్ డిప్యూటీ డిఇ విశ్వేశ్వర్‌రావు, మేనేజర్ వి.వెంకటేశ్వర్లు, ఆర్ఐ రఘుపతి, ఎస్ఐ హనుమాన్ ప్రసాద్‌తో పాటు రాజకీయ నాయకులు, వ్యాపారులు, ఎన్‌జిఓలు, యువజన సంఘాల నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని చైర్మన్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*చౌటుప్పల్, జనవరి 18 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామానికి చెందిన కందగట్ల యాదమ్మకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిఫార్సుతో మంజూరు అయిన రూ.25,500ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెకు ్కను బిజెపి మండల అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు బాలగోని లింగస్వామి, కందగట్ల బస్వారెడ్డి, శ్రీనురెడ్డి, వెంకటరెడ్డి, కొత్త యాదయ్య, స్వామిరెడ్డి, సాయిరెడ్డి రాంరెడ్డి, మారగోని గణేష్ తదితరులున్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి

### ప్రారంభానికి ఎమ్మెల్యే చిరుమర్తి రాక

**కట్టంగూర్, జనవరి 18 (ప్రభాతవార్త)**

కట్టంగూర్ మండల కేంద్రంలో గురువారం జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల వైద్యాధికారిణి డాక్టర్ బి.శ్వేతలు వెల్లడించారు. ఈమేరకు బుధవారం కట్టంగూర్‌లో కంటి వెలుగుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈనెల 19న ఉదయం 9గంటలకు మండలకేంద్రమైన కట్టంగూర్‌తోపాటు మండలంలోని చెరువు అన్నారం గ్రామపంచాయతీలలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కట్టంగూర్ మండలకేంద్రంలో జరిగే కంటి వెలుగు ప్రారంభోత్స వానికి నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు ఆయా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి తగు సలహాలను, సూచనలను



అందజేశారు. ఈకార్యక్రమానికి ఆయా గ్రామాల్లో ని ప్రజలు అధికసంఖ్యలో హాజరై కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రజలకు దూరపుచూపు, దగ్గరిచూపు పరీక్షలను చేసి అవసరమైన వారికి మందులు, కళ్ల అద్దాలను అందజేయబడునన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, హెల్త్‌సూపర్‌వైజర్ మేరి, ఆశా కార్యకర్తలు చౌగోని ధనలక్ష్మి, పొడిచేటి సునీత, చెరుకు జానకి, అబ్బగోని సంతోష తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

### జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు

### రవీంద్రకుమార్, ఎమ్మెల్యేలు పైళ్ల, చిరుమర్తి

**నకిరేకల్, జనవరి 18 (ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లాకేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ తొలి ఆవిర్భావ సభకు నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. బుధవారం నకిరేకల్‌లో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ భువనగిరి, నకిరేకల్ శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్యలతో కలిసి జెండా ఊపి సభకు హాజరయ్యే వాహనాలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే దేశ ప్రగతి సాధ్యమన్నారు. ఇవాళ దేశం మొత్తం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వైపు చూస్తుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మట్టికరవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి,



మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మండలపార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, జడ్పీటిసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నూతన్‌కల్, జనవరి 18 (ప్రభాతవార్త)**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నేటి నుండి నిర్వహించబడుతుందని ప్రతి ఒక్కరూ ఈ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆశ్రిత కోరారు. కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చేవారు తమ వెంట ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్‌ను తప్పని సరి కలిగి ఉండాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో విడతలవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మొదటగా నూతనకల్ 19.1.2023 నుండి 16.2.2023 వరకు మిర్యాలలో 19.1.2023 నుండి 6.2.2023 వరకు నిర్వహించబడుతుందని పరీక్షల అనంతరం వారి అవసరాలను బట్టి మందులు, కంటి చుక్కలు, అవసరమైన వారికి అద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విడతల వారీగా మిగతా గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నర్సింహగౌడ్ నియామకం

**నిడమనూరు, జనవరి 18 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని ఊట్కూరు గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నర్సింగ్ నర్సింహగౌడ్‌ను మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డి ఆదేశానుసారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బాసిపాక సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నర్సింగ్ రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొల్లేపల్లి రమేష్., బీసీ సెల్ అధ్యక్షుడుగా నర్సింగ్ గోవర్ధన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బాసిపాక గురవయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, జడ్పీటీసి నందికొండ మట్టారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, కుందూరు లక్ష్మారెడ్డి, శ్రీను, కోటయ్య, కొండల్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు 3మాసాల శిక్షణ

**నల్లగొండ కలెక్టరేట్, జనవరి 18 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ నల్లగొండ యందు అర్హులైన నిరుద్యోగ యస్‌సి యువతకు మూడు మాసాల పాటు ప్రీ ఎగ్జామినేషన్ కోచింగ్ ప్రత్యేక ఫౌండేషన్ కోర్సు (గ్రూప్ 2,3,4 అభ్యర్థులకు') శిక్షణను ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమశాఖాధికారి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈఅవకాశం కేవలం 100మంది అభ్యర్థులకు కల్పించినట్లు తెలిపారు. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి శిక్షణ ఫిబ్రవరి 6వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 8465035932, 9010895239 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# కొనసాగుతున్న గడపగడపకు కాంగ్రెస్ పార్టీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి పట్టణంలోని 1, 5వ వార్డుల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వ హించారు. గడప గడపకు కాంగ్రెస్‌లో భాగంగా ఆయా డివి జన్లలో మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సంద ర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన పరంగా విఫలమైన తీరును తెలియజేస్తూ, కాంగ్రెస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాన్ని ముందుకు సాగించారు. రానున్న రోజుల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేముల రామూర్తి, నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తాండూరి శ్రీమాన్, ఈర్ల స్వరూప, తూముల మహేష్, ధరణి సతీష్, పూరేళ్ల సుధాకర్, ఎండి.సర్వర్ పాషా, దొడ్డుపల్లి జగదీష్, బొంకూరి అవినాష్, బండారి సునీల్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కొలిపాక శోభ, ఆరె సంతోష్ తదితరులున్నారు.

# కట్టంగూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**కట్టంగూర్, జనవరి 18 (ప్రభాతవార్త)**



మండలకేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టిటిడిపి భువనగిరి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో ఎంతో ప్రాధాన్యతను కల్పించారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల పార్టీ కార్యదర్శి శ్రీపాద నంద కుమార్, ఉపాధ్యక్షులు బూరుగు తిరుమలేష్, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, మాదగోని రామకృష్ణగౌడ్, చింతల యాదయ్య పాల్గొన్నారు.

# టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు ఘననివాళులు

**డిండి, జనవరి 18 (ప్రభాతవార్త)**



డిండి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఎన్ టిఆర్ సేవలను కొనియాడారు. ఈకార్యరకమంలో మెత్యానాయక్, వావిళ్ల మల్లయ్య, బూషిపాక సాయిలు, కర్నాటి కేశవులు, చెన్నయ్య, రమేష్, కరుణాకర్‌రెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిసిరోడ్లకు శంకుస్థాపనలు

**డిండి, జనవరి 18 (ప్రభాతవార్త)**



డిండి మండల కేంద్రంలోని కురుమ యాదవుల బజార్ నుండి వాటర్ ట్యాంక్ వరకు, వాటర్ ట్యాంక్ నుండి యన్.హెచ్.-765 శ్రీశైలం హైవే రోడ్డువరకు ఎస్‌డిఎఫ్, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌గారి నిధులతో (15లక్షల రూపాయలతో )సి సి రోడ్డు నిర్మాణంనకు గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభోత్స వం జరుగుతుందని డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం ఆమె డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈకార్యక్రమానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బోరు మోటార్ ఏర్పాటు

**చండూరు, జనవరి 18 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని ఇడికుడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థుల సౌకర్యార్థం బుధవారం బోరు మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిల్లి యాదగిరి, పాఠశాల టీచర్ పిందోట నరేష్, గ్రామ యువకులు పంతంగి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు గడ్డకు పేరు తెచ్చిన నటుడు తారకరామారావు

### - టీడీపీ గ్రామ అధ్యక్షులు రంగాచౌహాన్

*తిరుమలగిరి సాగర్, జనవరి 18,ప్రభాతవార్త:*

తెలుగు గడ్డకే పేరు తెచ్చిన నటుడు నందమూరి తారక రామారావు అని నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టీడీపీ గ్రామ అధ్యక్షులు సపావత్ రంగాచౌహాన్, అభిమానులు మేరావత్ మునినాయక్‌లు అన్నారు. బుధవారం తిరుమలగిరి సాగర్ మండల ంలోని నాయకునితండాలో ఎన్టీఅర్ వర్థంతి 27వ వర్థంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చారన్నారు. మహానటుడిగా, నాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన గొప్ప వ్యక్తి అని అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేరావత్ బిచ్చనాయక్,



సేవానాయక్, రాజ్యముని, హనుమ, ముని, హత్తి, లక్ష్మడు, రంగా, నాగ, భిక్షం,శ్రీరామ్, రంగసాయి, నాగు, శివా, పందు తదితరులు ఉన్నారు.

# శ్రీస్వయంభు సన్నిధిన 23న కొబ్బరికాయల పాట

*మేళ్ళచెరువు జనవరి 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం జరిగిన మహా శివరాత్రి జాతర ఏర్పాట్ల సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ మహాశివరా త్రి 5 రోజుల తిరునాళ్ల జాతరలో ఫిబ్రవరి 18 నుండి ఐదు రోజులపాటు ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు అమ్ముకునేందుకు హక్కు పొందే బహిరంగ వేలంపాటను ఈనెల 23న సోమవారం రోజున ఆలయప్రాంగణంలో నిర్వహిస్తా మని అనా ్నరు. దానితో పాటుగా లడ్డు, పులిహోర ప్రసాదంలను భక్తులకు అమ్ముకునేందుకు హక్కు పొందే పాటను, కొబ్బరిచిప్పలు సేకరించుకునే పాటను నిర్వహిస్తామని అన్నారు. శ్రద్ధ కలిగిన వ్యాపారులు ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొని కొబ్బరికాయలు, లడ్డు పులిహోర ప్రసాదములు, హక్కులను పొందే పాటలను దక్కించుకోవా లని కోరారు. ఈ సమావేశంలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కొండారెడ్డి, న ర్సింహారెడ్డి, అభివృద్ధి కమిటి సభ్యులు, జాతర కమిటిల సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

*తిరుమలగిరి జనవరి 18 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖమ్మంలో జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకుతిరుమలగిరి మండలం నుండి ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిపథంలో పయనిస్తుందని, దేశవ్యాప్తంగా రైతు సంక్షేమం కోసం రైతులకు నిరంతరం ఉచిత విద్యుత్, రైతుబంధు వంటి పథకాలుఅమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, బిజెపిపాలిత రాష్ట్రాల ప్రజలు కరెంటు కష్టాలు పడుతున్నారని, సంక్షేమ పథకాలు అంటే





తెలంగాణ రాష్ట్రమే అన్నారు. సభకు బయలుదేరిన వారిలో రైతు కోఆర్డినేటర్ నరోత్తమరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లింగయ ్య, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ పాషా, నరేష్, వీరేశ్, బిఆర్ఎస్ నాయకులు తది తరులున్నారు. ఖమ్మం సభకు బయలుదేరిన మారె ్కట్ కమిటి చైర్మన్.. ఖమ్మంలో జరుగుతున్న భారీ బహిరంగసభకు తిరుమలగిరి మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్‌తోపాటు బిఆర్ఎస్ మున్సిపాల్టీ ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య, నాయకులు అడ్డబొట్టు చారి, లింగాల సురేష్, గణేష్, నాయకులు తదితరులున్నారు.

# కంటి వెలుగుల పండగ విజయవంతం చేయాలి

*నేరేడుచర్లటౌన్ జనవరి 18 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా తీసుకొని ప్రారంభిస్తున్న రెండవ విడత కంటి వెలుగు పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. బుధవారం మున్సిపల్‌కారా ్యలయంలో వైద్యాధికారులు, ఆర్పీలు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక ్కరు సద్వినియోగం చేసుకోవాలనా ్నరు. మున్సిపాల్టీపరిధిలోని 15వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. మున్సిపాల్టీపరిధిలోని 5వ వార్డులోని వ్యవసాయ మార్కెట్‌కార్యాలయంలో ఈనెల 19 నుండి 20 వరకు, 1వ వార్డులోని రామాపురం బిసి గురుకుల పాఠశాలలో,28నుండి25 వరకు, 13వ వార్డులో 27నుండి 31వరకు తెలుగు మీడియం పాఠశాలలో, 4వ వార్డులో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు, రాజీవ్‌నగర్ పాఠశాలలో 12వ 8వ వరకు ప్రగతి తెలుగు మీడియం, 14వ వార్డులో 8 నుండి 13 వరకు మార్కెట్ కార్యాలయంలో, 9వ వార్డులో 14 నుండి 18 వరకు విద్యానగర్‌స్కూల్‌లో, 7వ వార్డులో 17 నుండి 21 వరకు రామాపురంలోని బిసి గురుకుల, 10వ వార్డులో 22నుండి 24 వరకు



విద్యానగర్ పాఠశాలలో, 6వవార్డులో 27నుండి 11 వరకు విదా ్యనగర్ పాఠశాలలో, 15వ వార్డులో మార్చి 2నుండి 6 వరకు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో, 2వ వార్డులో 8 నుండి 10 వరకు విద్యానగర్ పాఠశాలలో, 3వ వార్డులో 13నుండి 15వరకు కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం, 11వ వార్డులో 16 నుండి 20 వరకు కృష్ణవేణి పాఠశాలలో, 8వ వార్డులో 21నుండి 24 వరకు బిసి గురుకుల పాఠశాలలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహిస్తున ్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, వైదా ్యధికారి నాగిని, వైద్యసిబ్బందిశ్యాంసుందర్‌రెడ్డి, నర్సయ ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బిఆర్ఎస్ సభకు భారీగా తరలిన కార్యకర్తలు




*మేళ్ళచెరువు జనవరి 18 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాల నుంచి బుధవారం ఖమ్మం బిఆర్ఎస్ ఆవిర్భావ బహిరంగ సభకు వందలాది లారీలతో కోలాటముల సాంస్కృతిక ప్రదర్శనలతో ఉతా ్సహంగా భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులుతరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు సూరిశెట్టి బసవయ్య, బాల వెంకటరెడ్డి, సర్పంచ్‌లు పందిళ్లపల్లి శంకరరెడ్డి, బేత కల్పన వీరనాగిరెడ్డి, మైలా మల్లికార్జున్‌రావు, షేక్ ఇమ్రాన్‌తోపాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌టి రామారావు ఆశయాలను అమలు చేయాలి

*మేళ్ళచెరువు జనవరి 18 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో బుధవారం జరిగిన ఎన్‌టిఆర్ వర్ధంత సభలో సురేష్ చౌదరి, శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి రా ష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటసార్వభౌమ నందమూరితారకరామారావు పవిత్ర ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచా ్చరు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో బండారుపల్లి రామకృష్ణ,నాగరాజు, శంకర్, కళ్యాణ్, శ్రీకాంత్, బొగ్గవరపు వీరభద్రరావుతోపాటు అధికసంఖ్యలో ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఖమ్మం భారీగా తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు-

### జై కెసిఆర్ నినాదాలతో మార్మోగిన నేరేడుచర్ల



*నేరేడుచర్లటౌన్ జనవరి 18 ప్రభాతవార్త*


బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు నేరేడుచర్ల మున్సిపాల్టీతోపాటు మండలంలోని వివిధ గ్రామాలనుండి బిఆర్ఎస్‌నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా లారీలు, బస్సులు, కార్లతో రా ్యలీలు నిర్వహించారు. జై కెసిఆర్, జై కెటిఆర్, జై శానంపూడి నినాదాలతో పట్టణం మొత్తం మార్మోగింది. వీధులు మొత్తంగులాబి మయమైంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు చల్లా శ్రీలతారెడ్డి, అరిబండి సురేష్‌బాబు, ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి నర్సయ ్య, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ ్య, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సొసైటి చైర్మన్ పేరబోయిన వీరయ్య, పిఏసిఎస్ చైర్మన్లు అనంతు శ్రీను, శ్రీకాంత్, కౌన్సిలర్లు,సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## మహానటుడిగా, నాయకుడిగా చరిత్ర సృష్టించిన శకపురుషుడు తారకరామారావు

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 18:**
మహానటుడిగా, నాయకుడిగా చరిత్ర సృష్టించిన శకపురుషుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని టీడీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముప్పా అరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం హాలియాలో ఎన్టీ రామారావు 27వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ తెలుగు గడ్డకే పేరు తెచ్చిన ఘనుడు ఎన్‌టీఆర్ అని , తెలుగు ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి, తెలుగు యువ రాష్ట్ర కార్యదర్శి కంచర్ల వెంకన్న, హరినాయక్, తిరుపతయ్య, రమణారెడ్డి, వెంకన్న, సైదులు, వేముల రామస్వామి, ముజ్జు రవి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మహానేత ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు

**నేరేడుచర్లటౌన్ జనవరి 18 ప్రభాతవార్త**
దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను బుధవారం నేరేడుచర్లలో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రదానకూడలిలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి టిడిపి సీనియర్ నాయకులు పాల్వాయి రమేష్, ఇంజమూరి వెంకటయ్య, పొనుగోటి జంగయ్యలు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ఆశయసాధన కొరకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని టిడిపిని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీనిబలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడపు నాగేశ్వరరావు, కుంటిగొర్ల రామచం ద్రయ్య, యడవెల్లి వెంకటరెడ్డి, పచ్చిపాల వెంకన్న యాదవ్, సైదాచారి, ఎనుగంటి పుల్లయ్య చౌదరి, సామసైదులు, బొల్లెద్దు నగేష్, శీనేని రాములు, గోవర్ధన్,మల్సూర్, సుబ్బారావు, వెంకయ్య, పి.అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలిక మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలిః ఎస్ఎఫ్ఐ

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 18:**



అంగడిపేట గ్రామంలో మైనర్ బాలికలను అత్యాచారం చేసి మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం హాలియాలో నిందితుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బస్‌స్టేజ్ వద్ద దింపుతామని కారులో ఎక్కించుకొని ముగ్గురు యువకులు ఇతర ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం జరిపి తీవ్ర రక్తస్రావంతో బాలిక మృతికి కారకులైన వారిని వెంటనే ఉరితీసి బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్; సాయి, చందు, నాగరాజు, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును వినియోగించుకోవాలి

**అడవిదేవులపల్లి,18,జనవరి,ప్రభాతవార్త:**
ప్రభుత్వం నేటి నుండి ప్రారంభించనున్న కంటివెలుగు కార్యక్రమాన్ని అడవిదేవులపల్లి మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఉదయం 9గంటలకు ప్రారంభించబడుతుందని, కంటి సమస్యలతో బాధపడుతున్న మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి బాలాజి నాయక్ అన్నారు.అధికారులు,మండల ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు వైద్యశిబిరం మాక్ డ్రిల్‌ను మండల పరిషత్ ప్రత్యేక అధికారి ద్వారక్ , ఎంపిడివో మసూద్ షరీఫ్, ఇన్చార్జ్ ఎమ్మార్వో వై. రఘులు పరిశీలించారు. కంటివెలుగు వైద్య శిబిరంలో పరీక్షకోసం వచ్చేవారు ముందుగా రిజిస్ట్రేషన్ మొదలుకొని పరీక్షలుచేసుకుని తిరిగి వెళ్లేవరకు ఏర్పాటు చేసిన ప్రతి టేబుల్‌ను పరిశీలించి వారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బంది ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి నుండి మండలంలో వాటి పరిధి గ్రామ పంచాయితీలలో నిర్వహించనున్న కంటివెలుగుకార్యక్రమాన్ని గుర్తించి శిబిరాల్లో ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం సౌకర్యాలు ఉండాలని, ఎవరికి కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అంతేకాకుండా ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. శిబిరం ప్రారంభం అయిన తరువాత ప్రతిరోజు సిబ్బంది అందుబాటులో ఉండాలని, నిర్లక్ష్యం చేయకుండా విధులు నిర్వర్తించాలని అన్నారు. శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డు ,ఫోన్‌నెంబర్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఉపేందర్, అజాహర్ అహ్మద్, నిపున్, సిహెచ్‌ఓ ఎండి ఆసహెద్,ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు , తదితరులు పాల్గొన్నారు.




## ఈశ్వర్‌నగర్ వద్ద మినీ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 18:**



హాలియా మున్సిపాలిటీ 8వ వార్డు ఈశ్వర్‌నగర్ వద్ద హైవే రోడ్డుపై ఇరువైపులా మినీ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత పది రోజుల క్రిత గ్రామానికి చెందిన శ్రీను అనే గిరిజన రైతు రోడ్డు దాటుతుండగా యాక్సిడెంట్ జరిగిందని ఇలాటి మరోక సంఘటన పునరావృత్తం కాకుండా వెంటనే మినీ స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా గ్రామం వద్ద ఆర్‌టీసీ బస్సులు ఆగే విధంగా బస్‌స్టాప్ అధికారులు బోర్డులను ఏర్పాటు చేసి బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు రమావత్ నరేష్‌నాయక్, నేనావత్ అశోక్‌కుమార్, సబావత్ ప్రదీప్‌నాయక్, జటావత్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### . డాక్టర్ శ్రీదేవి

**చింతపల్లి,18జనవరి,ప్రభాతవార్త:**



రెండవ విడదత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీదేవి అన్నారు. గురువారం నుండి చింతపల్లి మండల కేంద్రంలో 17రోజులు, ఉమాంతలపల్లి గ్రామంలో 5 రోజులు కంటివెలుగు క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 18సంవత్సరాలు పైబడినవారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి కళ్ల అద్దాలను, మందులను అందిస్తామని అన్నారు.కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు లేదా ఆరోగ్యశ్రీకార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. మండల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## సమన్వయంతో కంటివెలుగును విజయవంతం చేయాలి

### ఆర్‌డివో జయచంద్రారెడ్డి



**తిప్పర్తి,18జనవరి, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆర్‌డివో జయచంద్రారెడ్డి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని కంటివెలుగు శిబిరాన్ని ఆయన తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడివో పబ్బతిరెడ్డి మహేందర్ రెడ్డి, మండల వైద్యాధికారి ప్రదీప్ బాబులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18సంవత్సరాలు పైబడిన వారంతా కంటివెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకునేలా , వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిహెచ్‌ఓ సోమయ్య, ఆశ సిబ్బంది, వివిద శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రెండో స్థాయి పరీక్షకు హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 18:**
ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో రెండో స్థాయి పరీక్షకు హాలియా మున్సిపాలిటీలోని హాలియా పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఎన్.హన్విక, బి.కావ్యలు మొదటి లెవల్ పరక్ష నుంచి రెండవ లెవల్ పరీక్షకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా బుధవారం ప్రతిభ కనబరిచి పరీక్షకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎమ్.మోహన్‌రావు, డైరెక్టర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ గోపినాయక్, గణిత శాస్త్ర , సైన్స్ ఉపాధ్యాయులు కాశయ్య, విష్ణు, మల్లిఖార్జున్, అంజిబాబులు అభినందించారు.

# అవిర్భావ సభకు బయలుదేరిన నేతలు

**చిట్యాల,18జనవరి,(ప్రభాతవార్త):**
ఖమ్మంలో జరుగుతున్న భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ సహసభకు చిట్యాల మండల టిఆర్ఎస్ ముఖ్య నాయకులు బుధవారం బయలుదేరి వెళ్లారు. దేశంలో బిజెపికి సాటి బిఆర్ఎస్ అని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి అన్నారు. సభకు వెళ్లినవారిలో మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పార్టీ మండల అధ్యక్షులు ఆవుల ఐలయ్య, నాయకులువనమా వెంకటేశ్వర్లు, కొలను వెంకటేశ్, కల్లూరి మల్లారెడ్డి, బెల్లి సత్తయ్య, సిలివేరు శేఖర్,సాగర్ల గోవర్ధన్,శీలా సత్యనారాయణ, జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్, పోలేపల్లి సత్యనారాయణ,ఇమ్మడి వెంకన్న, ముబీన్; దాసరి నరసింహ,తదితరులు ఉన్నారు.

## 20వ తేదీన సర్వసభ్య సమావేశం

**హాలియా, (ప్రభాతవార్త), డిసెంబర్ 18:**
ఈనెల 20వ తేదీన అనుముల మండల సర్వసభ్య సమావేశాన్ని అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎంపీడీవో గోళ్ల లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసర్వ సభ్య సమావేశానికి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు తమ నివేదికతలతో సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**మిర్యాలగూడ క్రైం, జనవరి 18 (ప్రభాతవార్త**
మహిళలు, యువతులపై అగాయిత్యాలకు పాల్పడుతున్న నిందితుల పట్ల ప్రభుత్వ మెతక వైఖరి వల్లనే దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని బిజెపి ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివమాదిగ అన్నారు. బుధవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ పిఎపల్లి మండలానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసి అమె మరణానికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.బిఆర్ఎస్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలయ్యాయని,ప్రభుత్వ అసమర్థపాలనకు నిదర్శనమన్నారు. పోలీసులపై బిఆర్ఎస్ నాయకుల పెత్తనం పెరిగి నేరస్తులకు భయం తగ్గిందన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేసి అమె మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ క్రైం, జనవరి 18 (ప్రభాతవార్త**
గ్రామస్థాయిలో ప్రజలు ఎదురొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ సమస్యలతో సతమతమవుతున్నారని, వాటి పరిష్కరం కోసం ప్రజా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా ఉద్యమాలతోనే గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికులుగా పనిచేసి ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి పార్టీని పటిష్టపరాచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి , పాండు, అయూబ్ తిరుపతి రాంమూర్తి, శశిధర్‌రెడ్డి , రమేష్, సైదులు, రొండి శ్రీనివాస్, దయానంద్, రమేష్, లక్ష్మినారాయణ,

# ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

**మిర్యాలగూడ అర్బన్, జనవరి 18 (ప్రభాతవార్త**



తెలుగువారి కీర్తి పతాక నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా అయనకు మననివాళులర్పించారు. అనంతర బస్టాండ్ సమీపంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు నటుడిగా, రాజకీయ నేతగా పేదలు వెనుకబడిన కులాల సంక్షేమం కోసం ఆయన తెచ్చిన పథకాలు పాలన పరమైన సంస్కరణలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎన్‌టిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా సుందర్ టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ గావించి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు సత్యం, జడ రాములుయాదవ్, పోగుల సైదులుగౌడ్, గుంజ కొండలు, వాసు, ముకెర అంజిబాబుయాదవ్, శ్రీను, రవి, సైదులు, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**త్రిపురారం, జనవరి 18 (ప్రభాతవార్త**
మండలంలో ఈనెల 19 నుండి వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ అలివేలుమంగమ్మ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో రైతువేదిక, రాగడపలోని గ్రామపంచాయత ఈ కార్యక్రమాల్లో నిర్వహించే కంటి వెలుగు కేంద్రాలను సందర్శించి వసతులపై కార్యదర్శులకు దిశ నిర్దేశం చేశారు. అదే విధంగా పెద్దదేవులపల్లి ప్రాథమిక అరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 19న స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని రెండు ప్రాథమిక అరోగ్య కేంద్రాల పరిధిలోని మూడు బృందాలు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాజశేఖర్, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికులకు గుర్తింపు కార్డులు

**నేరేడుచర్లరూరల్ జనవరి 18 (ప్రభాతవార్త**
నేరేడుచర్ల మండలంలోని సోమారం గ్రామానికి చెందిన 40 మంది గీత కార్మికులకు గుర్తింపుకార్డులను బుధవారంజిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి

# ఖమ్మం బహిరంగ సభకు తరలివెళుతున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**హుజూర్‌నగర్ జనవరి 18 (ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఖమ్మం బహిరంగ సభకు తరలి వెళుతున్న వాహనాలను జెండా ఊపిప్రారంభించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నేడు జరగబోతున్న ఖమ్మం బహిరంగసభతో దేశ భవిష్యత్ మారబోతుంది. కాంగ్రెస్, బిజెపి యేతర పాలనకై దేశం మొత్తం ఎదురు చూస్తుంది. బిజెపి పాలనకు చరమగీతం పాడేందుకు దేశంలోని ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరుకాబోతున్నారు. సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీస్థాపనతో దేశంలోని ముఖ్య నాయకులంతా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతునా్నరు. హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా భారీగా బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఖమ్మం భారీ బహిరంగ సభకు హాజరవుతున్నారు.

## మన ఊరు, మన బడి పనులను పర్యవేక్షిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్


**హుజూర్‌నగర్ జనవరి 18 (ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నతపాఠశాల హుజూర్‌నగర్‌ను మన ఊరు, మన బడి పనులను పర్యవేక్షించే నిమిత్తం జిల్లా విద్యాశాఖాధికారి కె.అశోక్ పాఠశాలలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన ఊరు, మన బడి కింద చేపట్టిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల హుజూర్‌నగర్ ఉపాధ్యాయులతో 10వ తరగతి పరీక్ష ఫలితాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్యా సైదానాయక్, ప్రధానోపాధ్యాయులు మల్లెల ఉదయశ్రీ, సామల వెంకటరెడ్డి, తాతరాజు శ్రీనివాస్, లోకసాని శ్రీనివాసరెడ్డి, మాతంగి ప్రభాకర్‌రావు, యరబోయిన ఉపేందర్, వసంతరావు, అన్వేష్, శేషగిరి, వెంకటేశ్వర్లు, అరుణ,రాణి, జానీబేగం, అశోక్‌కుమార్, జ్యోతి, సిఆర్‌పి సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభకు కదిలిన బిఆర్ఎస్ శ్రేణులు

**నేరేడుచర్లరూరల్ జనవరి 18 (ప్రభాతవార్త**



ఖమ్మం పట్టణంలో జరుగుతున్న భారత రాష్ట్ర సమితి బహిరంగ సభకు నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాలనుండి భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు,నాయకులు కదిలి వెళ్లారు. పలు గ్రామాల నుండి ట్రాక్టర్లపై, లారీలపై, కార్లపై తరలి వెళ్లారు. పెద్దఎత్తున మండలంలోని గ్రామాలనుండి బిఆర్ఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, మున్సిపాల్టీ వైస్ చైర్‌పర్సన్ పోరెడ్డి శ్రీలతారెడ్డి, సైదులు తదితరులుపాల్గొన్నారు.

# ఉద్యమ కళాకారుడు మల్లేష్‌కు అనిల్‌కుమార్ రెడ్డి ఘన నివాళి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు కందుకూరి మల్లేష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బుధవారం ఆయన మృతదేహానికి కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కళాకారులు పాత్ర ఎంతో గొప్పదని, కందుకూరి మల్లేష్ తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఎంతోమందికి స్ఫూర్తి నింపి ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించారు. ఎందరో వ్యక్తుల జీవితాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్న నేడు వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సదుపాయాలు అందకపోవడం శోచనీయమని ఆయన అవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఎంతోమంది పేదల ప్రాణాలు ఈ పథకం భరోసాగా నిలిచేదని, నేడు అలాంటి పథకాలు లేకపోవడంతో పేదవాడికి ఆపదవస్తే తీవ్రమైన ఇబ్బందులతోపాటు మరణమే దిక్కు అవుతుందని ఆయన అన్నారు. మల్లేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని రూ.10లక్షలు అగ్రిగేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సామ



మధుసూదన్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేష్‌యాదవ్, గునిగంటి రమేష్‌గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్, మండల నాయకులు ట్రింకుల్‌కార్ వెంకటేష్, గౌస్ కొండ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిట జంగారెడ్డి, కాసుల నరసింహ, మనకుంట్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి శ్రేణులు

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



భూదాన్ పోచంపల్లిలో బుధవారం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకుని టిడిపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల నరసింహ, భారత భూషణ్, సురకంటి లక్ష్మారెడ్డి, పున్న గణేష్, కుక్కలి మహేష్, భారత ఆంజనేయులు, చిలువేరు శంకర్, గోవర్ధన్, మల్లేష్, గంజి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అంటే వ్యక్తి కాదు వ్యవస్థ

**చిట్యాల రూరల్, జనవరి 18 ప్రభాతవార్త**

ఎన్టీఆర్ అంటే ఒక వ్యకిత కాదని ఆయన ఒక వ్యవస్థ అని, సాధారణ రైతు కుటుంబంలో జన్మించి తెలుగు జాతికే గుర్తింపు తెచ్చిన మహనీయుడు అని టిడిపి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సీమ లింగయ్య, సుంకెనపల్లి భాద్యులు బాతరాజు మల్లేష్ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లో పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలు మారిన తరగని అభిమానాన్ని చూరగొన్న మహనీయుడు, మహానుభావుడు అని, బడుగు బలహీనవర్గాలకు రాజకీయ ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింపజేసిన యుగపురుషుడు అన్నారు. సమాజమే



దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో గరిషె శ్రీనివాస్, నమ్ముల క్రాంతి, అచ్చిన సాయిలు, జెట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలూరు పిఎస్ఎస్ డైరెక్టర్ల రాజీనామా

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చెందిన ఐదుగురు డైరెక్టర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసి ఆ పత్రాన్ని జిల్లా సహకార అధికారులకు అందించారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన డైరెక్టర్లు వైస్ చైర్మన్ వాటితో మల్లారెడ్డి, డైరెక్టర్లు బొబ్బల బాలకృష్ణారెడ్డి, ఉడతల జంగయ్య, పార్టీ బుచ్చిరెడ్డి, గట్టు రాంరెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. జూలూరు పిఏసిఎస్‌లో గత ఆరు నెలల క్రితం చైర్మన్, సీఈఓల చేస్తున్న అవినీతిపై అధికారులకు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. సంబంధిత అధికారులు విచారణ జరిపి, అవినీతి చేవారని నివేదిక వచ్చాక కూడా వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు అన్నారు. ఇప్పటికే చాలాసార్లుగా సహకార అధికారులు, జిల్లా కలెక్టర్‌కు, మండల ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్మాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తూ మూకిమూడిగా రాజీనామా చేసామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# స్నేహితురాలికి ఆర్థిక చేయూత

**చిట్యాల రూరల్, జనవరి 18 ప్రభాతవార్త**



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన అవిశెట్టి రజిత తండ్రి ముత్యాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అదే గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఆమెతో పాటు 2007-08 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు స్వస్తిక్ యూత్ పేరున వారంతా కలిసి సేకరించిన రూ. 10 వేలను ఆమెకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వస్తిక్ యూత్ సభ్యులు అంతటి నరేందర్, పోల సైదిరెడ్డి, కోరబోయిన వేణు, అంతటి వెంకన్న, మట్టిపల్లి నాగరాజు, అవిశెట్టి మల్లేష్, మేడి రమేష్, మర్రి కిరణ్, సాగర్ల శేఖర్, చెరుకు శంకర్, సుంకరి జ్యోతి, లలిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**చిట్యాల రూరల్, జనవరి 18 ప్రభాతవార్త**



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహపడవద్దని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం సహకారంతో నిర్వహించిన అండర్ - 17 గ్రామ స్థాయి కబడ్డి పోటీలు బుధవారం ముగిశాయి. విజేతకు మొదటి బహుమతిగా రూ. 2 వేలు, రెండవ బహుమతిగా వెయ్యి రూపాయల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సుగుణమ్మ, నీలకంఠం నరేష్, తోటకూరి బాలమల్లు, తెలుసూరి సైదులు, చిలుకల ఇద్దయ్య, శిరస్సు వెంకన్న, నర్సింహ, కాటం గణేష్, గుండెబోయిన నర్సింహ, చిలకల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**చిట్యాల రూరల్, జనవరి 18 ప్రభాతవార్త**

మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బైకాని మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటం సత్తయ్య, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయచ్య, రఘుమారెడ్డి, గోలి గణేష్, దేశబోయిన భిక్షమయ్య, ఏనుగు పద్మారెడ్డి, గోలి మహేష్, దేశబోయిన మల్లేష్, అంశాల సత్యనారాయణ, మల్లారెడ్డి, యాదయ్య, చిర్రగోని శ్రీశైలం, ఆరూరి శివ, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త**

టిడిపి వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన టిడిపి మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు బందారపు శివరాం ప్రసాద్, లింగాల యాదయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సుకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో



చెన్నారపు సత్తయ్య, చింత రాజు, చింత లక్ష్మణ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

*నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త*

మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన గందమల్ల దయాకర్ అనారోగ్యం కారణంగా మెరుగైన చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా బుధవారం స్థానిక నాయకులు ఉస్మానియా యునివర్సిటీ విద్యార్థి ఉద్యమనాయకులు గద్దగూటి యాదగిరి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు.ఆయన వెంట స్థానిక నాయకులు గడ్డం పశుపతి, కొరివి శివరాం, మేడబోయిన ఐలయ్య, మేడబోయిప అంజయ్య,



దాసరి లింగయ్య, ఒరుగంటి రాములు, తవిటి శేఖర్, యాదగిరి, రంగనాధ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు కంటి వెలుగు ప్రారంభోత్సవం

*మునుగోడు, జనవరి 18 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఎంపిడివో జానయ్య, పంచాయితీ కార్యదర్శి మురళీమోహన్‌లు బుధవార ం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజలు సకాలంలో హాజరై ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలిన గులాబి శ్రేణులు

*నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త*



బుధవారం ఖమ్మం లో జరగిన బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు నార్కట్‌పల్లి మండలం నుండి భారీగా గులాబి శ్రేణులు తరలివెళ్ళాయి.సభకు బయలుదేరిన వాహనాలను నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య , జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్ర కుమార్, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు.

## జాతి గౌరవాన్ని ఇనుమడింపచేసిన మహనీయుడు ఎన్టీఆర్

*రామన్నపేట, జనవరి18 ప్రభాతవార్త*

తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింప చేసి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించడానికి తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహానీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నాపోలు నర్సింహ, భువనగిరి జిల్లా పార్టీ రైతుసంఘం విభాగం అద్యక్షులు తాళ్ళపల్లి సత్తిరెడ్డిలు కొనియాడారు. బుదవారం ఎన్గీఆర్ వర్దంతిని పురస్కరించుకుని స్దానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పార్టీ నాయకులతో కలిసి రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అలాంటి మహానుభావుడు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చి మళ్ళీ ఆ పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ వీరన్న, పార్టీ మండల అద్యక్షులు నీల యాదయ్య, సిరిపురం మాజీ సర్పంచి రాపోలు నిర్మల, రాపోలు బలరాం, తెలుగు యువత మండల అద్యక్షులు మీర్జా ఫజల్, నకిరెకంటి గణేష్, పోచబోయిన నర్సింహ, సత్యం, నరసింహ, పున్న వెంకటేశ్, గంజి వీరయ్య, ఉప్పల ప్రభాకర్, వీరేశం, రాములు, నర్సింహ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు భారీగా తరలిన బారాస పార్టీ శ్రేణులు

*నల్లగొండఅర్బన్,18జనవరి,ప్రభాతవార్త:*



ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు నల్లగొండ పట్టణంనుండి బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ , ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ , 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంనుండి జై కెసిఆర్ , జై బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తూ పలు వాహనాలలో పార్టీ శ్రేణులు బుధవారం బయలుదేరారు.ఈ కార్యక్రమంలో కూతురు జానారెడ్డి, నక్క వెంకటేశం, బుచ్చల నాగరాజుగౌడ్, విక్రమ్‌రెడ్డి, మెండు విద్యాసాగర్ రెడ్డి, పిల్లి కోటేష్; జక్కల సంపత్, బొడ్డుపల్లి రవి, మేకల రవి, మండలి పరమేష్, ఆవుల జానయ్య, శంకర్, బంగారి యాదవ్, చిర్ర వెంకట్‌రెడ్డి, ఆవుల సాయితేజ, జక్కల శంకర్, పిల్లి శంకర్, యాదగిరిరెడ్డి, కడారి సైదులు యాదవ్, సుకరబోయిన గణేష్ యాదవ్,,జానీగౌడ్,రాజశేఖర్,సుంకరబోయిన డైమండ్ వెంకట్, నాగరాజు, ధనుష్ యాదవ్; శ్రవణ్‌రెడ్డి, ఉపేందర్, తేజ,శివ, పాల్గొన్నారు.

## దేవరకొండను నూతన జిల్లాగా ప్రకటించాలి

### .... యువజన విద్యార్థి సంఘం

*దేవరకొండ,18జనవరి,ప్రభాతవార్త:*



ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం వెనుకబడిన దేవరకొండను నూతన గిరిజన జిల్లాగా ఏర్పాటుచేయాలని యువజన విద్యార్థి సంఘాల నేతలు కోరారు. బుధవారం పట్టణంలో స్థానిక ఐబి వద్ద వారు మాట్లాడుతూ అన్నివిధాల అనుకూలంగా ఉన్న దేవరకొండనే జిల్లాగా ఏర్పాటుచేయాలనే ఆకాంక్ష ప్రజల్లో ఉందని, జిల్లా సాధన ఉద్యమంలో ప్రజా ప్రతినిధులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంధంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొర్ర రాంసింగ్‌నాయక్, కిన్నెర హరికృష్ణ, ఎండి సిరాజ్, ఎర్ర కృష్ణ, జాంబవ్, వంగూరి వెంకటేశ్వర్లు, చింతపల్లి సతీష్ గౌడ్, కొర్ర నాగరాజు నాయక్; ఎర్ర గణేష్, కేతావత్ రమేష్ నాయక్, ఎండి ఖదీర్, వడిత్య చైతన్య నాయక్,రమావత్ సేవానాయక్, స్వామినాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దుండంగులను కఠినంగా శిక్షించాలి

*దేవరకొండ,18జనవరి,ప్రభాతవార్త:*




నల్లగొండ జిల్లా పిఏపల్లి మండలంలో మైనర్ బాలిక కావ్యపై అఘాయిత్యానికి పాల్పడి, హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చూస్తూ ఏబివిపి ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యాసంస్థలను బంద్ చేశారు. అనంతరం స్తానిక బస్టాండ్ వద్ద కోదాడ జడ్చర్ల రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులను చట్టప్రకారం శిక్షించి బాలికకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపిచంద్, అంకురి శ్రావ్య, రాకేష్, ప్రభు,మధు, కమలాకర్, హరీష్, కార్తీక్, చందు,తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా స్తానిక బస్టాండ్ వద్ద కోదాడ జడ్చర్ల రహదారిపై ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ,యుఎస్ఎఫ్ఐ , పిడిఎస్‌యు, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.అనంతరం విద్యాసంస్థల బంధ్‌కు పిలుపునిచ్చారు.నిందితులు దిలీప్, నరేష్, శివలను కఠినంగా శిక్షించాలని, కావ్యకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకుల వంగూరి వెంకటేశ్వర్లు, వలమల్ల ఆంజనేయులు ,బుడిగ వెంకటేశ్, నూనెసురేష్, బొడ్డుపల్లి అర్జున్, నల్లగాసు సైదులు, వట్టేపు శివకుమార్, సౌబాన్ అజీజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి అండగా....

*నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త*



ఇటీవలి మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన ఈదులకంటి వెంకటయ్య గౌడ్ ప్రమావశాత్తు తాటి చెట్టుపైనుండి క్రింద పడి గాయాలపాలూనందున రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి టాడి చైర్మన్ బుర్ర వెంకటేశం ద్వారా మంజూరైన 15 వేల చెక్కును బుధవారం బిసి తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు గుండాల మల్లేష్ గౌడ్, కట్టంగూరు సర్పంచ్ సతష్‌తో కలిసి బాధితునికి అందజేశారు.గీత కార్మికులకు ఎల్లవేళలా బిసి సంక్షేమ సంఘం, గౌడ సంఘం అండగా ఉంటుంది అని అన్నారు.కార్యక్రమంలో అమ్మనబోలు సొసైటీ అధ్యక్షుడు సురుగు ఐలయ్య, వార్డు సభ్యులు కట్టంగూరు ఖాఠమయ్య, బొడిగె భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నా-జడ్పీ చైర్మన్



*నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని నక్కలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు పల్లగొర్ల సుఖేందర్ యాదవ్ ఇంటివద్ద నిర్వహించిన యల్లమ్మ మల్లన్న పండుగలకు ఆయన హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.ఆయన వెంట ఎంపిటిసి కనుకు అంజయ్య, మాజి ఎంపిటిసి చీనేటి సత్తయ్య, మండల నాయకులు ఈద నర్సింహ్మ, ఉపసర్పంచ్ శ్రీపతి సైదులు, వరికుప్పల వెంకన్న,భాషపాక రవి కుమార్, గుత్తా కరుణాకర్ రెడ్డి, డెంకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కంటి వెలుగు కార్యక్రమం

*నార్కట్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని నేడు మండలంలోని యల్లారెడ్డిగూడెం , కొండపాక గూడెం, అక్కెనపల్లి గ్రామాలలో నేడు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రారంభం కానున్న నేపధ్యంలో అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, సంబంధిత మండల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,18జనవరి,ప్రభాతవార్త:



మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బుర్రి లక్ష్మయ్య కుటంమాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు బాస్కర్‌రావు పరామర్శించి ఆమె చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేమలపల్లి సర్పంచ్ చిర్ర మల్లయ్య అత్త అక్షమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎర్రబోయిన లింగయ్య, పెద్దదేవులపల్లి పిఏసిఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు,నాయకులు రాయినబోయిన వెంకటేశ్వర్లు, కత్తి వెంకటేవ్వర్లు, ,బాస్కర్, కోటయ్య, తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్‌పై కేసు నమోదు

త్రిపురారం,18జనవరి,ప్రభాతవార్త:



త్రిపురారం మండలం బొర్రాయి పాలెంలో రేషన్ డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ ప్రమీల తెలిపారు. మంగళవారం పౌర సరఫరాల డిటి రామకృష్ణారెడ్డి ఆర్ఐ, సురేందర్‌సింగ్ టాకూర్‌లు ఆక స్మికంగా షాపును తనిఖీచేశారు. ఉండవలసిన స్టాక్‌కంటే 5కింటాల 85కిలోల బియ్యం తక్కువ ఉన్నందున కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు అప్పలమ్మ గూడెం రేషన్ డీలర్ ఎస్‌కె హసేన్‌కు అదనపు బాద్యతలు అప్పగించినటుల ఆమె తెలిపారు. ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు ఎంఆర్ఐ గుండె బోయిన సైదులుయాదవ్ పాల్గొన్నారు

## ఖమ్మం సభకు తరలిన గులాబి శ్రేణులు

### ...జెండా ఊపి ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి

త్రిపురారం,18జనవరి,ప్రభాతవార్త:

భారతరాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు పార్టీ శ్రేణులు బుదవారం భారీగా



తరలి వెళ్లారు. ఖమ్మంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆవిర్భావ సభకు మండల నాయకత్వం పార్టీ శ్రేణులను సమీకరించి మండల కేంద్రంలో భారీ ర్యాలి నిర్వహించారు. బహిరంగ సభకు తరలివెళ్లిన పార్టీ నాయకుల వాహన సేనిని నిడమనూరు ఏఎంసి చైరమన్ మర్ల చంద్రారెడ్డి జెండా ఊపి ప్రాంరంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వె ంటాచారి, సర్పంచ్‌లు కలగాని శ్రవణ్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసపి డైరెకటన దైద రవి, నాయకులు రామచంద్రయ్య, కామర్ల జానయన, మడుపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు

రామగిరి, జనవరి18, ప్రభాతవార్త

మండలంలోని రామయ్యపల్లి, సింగిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఇటీవలే మరణించారు. కాగా వారి కుటుంబాల సభ్యులను జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. వివరాల్లోకి వేళ్లితే మండలంలోని రామయ్యపల్లి గ్రామంకు చెందిన ఇరుపాటి శ్రీదేవి, దాడి సతీష్‌లు, అదే విధంగా సింగిరెడ్డిపల్లి గ్రామంకు చెందిన తోట లింగమ్మ, గాండ్ల మల్లేషంలు ఇటీవలే వివిధ కారణాలతో మరణించారు. కాగా వారి కుటుంబాలను పుట్ట మధుకర్ పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈక్రమంలో వారిని పరామర్శించి అరోగ్యా విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయన వేంట ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, ు పాల్గొన్నారు

# ఆర్ఎంపిల సేవలు అభినందనీయం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



గ్రామాల్లో ఆర్ఎంపి, పిఎంపి ల సేవలు అభినందనీయమని కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. కరీంనగర్ జిల్లా ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షులు కాసం రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నమనేని నర్సింహా రాజు, కోశాధికారి సంపత్‌తో పాటు కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామాల్లో అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తారని, వీరిపై ప్రజలకు నమ్మకం ఉంటుందని అన్నారు. గ్రామాల్లో ఆర్ఎంపి లే కీలకమని, మీరంటే సిఎం కేసీఆర్, హరీష్ రావుకు అభిమాని తెలిపారు. తాను ఆర్ఎంపిలకు అండగా ఉంటానని, అవసరమైనప్పుడు కాల్ చేస్తే సకాలంలో స్పందిస్తారని చెప్పారు. మీరు ఐక్యంగా ఉంటే గుర్తింపు లభిస్తుందని సూచించారు. ప్రభుత్వం తరపున గుర్తింపునకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ప్రజల నుంచి మిమ్మల్నీ ఎవరూ దూరం చేయరని తెలిపారు. ఆర్ఎంపి లు తనకు అన్నదమ్ములని అన్నారు. జిల్లాలో భవన నిర్మాణం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. నూతన కార్య వర్గానికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అసో సియేషన్ జిల్లా అధ్యక్షులు కాసం రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నమనేని నర్సింహా రాజు, కోశాధికారి యాదగిరి సంపత్ తో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి బెజ్జంకి రవీందర్, జోనల్ అధ్యక్షులు దొంతుల మనోహార్, మిట్టపల్లి రాజమౌళి, కంకనాల ప్రభాకర్ రెడ్డి, కుసుమ శంకర్, కొల్ల సంజీవ్ రెడ్డి, పలు జిల్లాల, మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జువ్వాడిపై ఎమ్మెల్యే వాఖ్యలు అనుచితం

### -నిరసనగా ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

### -కాంగ్రెస్ శ్రేణుల నిరసన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావుపై ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన వాఖ్యలు అనుచితమని తెలుపుతూ నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద శాస్త్రి చౌరస్తా వద్ద ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ అనుచరుల అవినీతిని నిరంతరం నీలదీస్తున్న జువ్వాడి కృష్ణారావుని సహించలేక విచక్షణ జ్ఞానం కొల్పొయి బిపి, షుగర్‌లు పెంచుకుని పిచ్చి పిచ్చిగా రత్నాకర్‌రావు పట్ల అనుచితంగా మాట్లాడితే ఎమ్మెల్యే కబడ్దార్ అని హెచ్చరించారు. మాజీ మంత్రి రత్నాకర్ రావు స్వతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వ్యక్తి నిరంతరం బడుగు బలహీన వర్గాల కొరకు పోరాడిన వ్యక్తి అని అటువంటి వ్యక్తిపై ఇలాంటి వాక్యలు చేయడం హాస్యాస్పదం గతంలో రత్నాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు మీరు కాంట్రాక్ట్ సోమ్ములు డబ్బుల కొరకు ఎన్ని సార్లు వారి వెంట తిరిగి వారి కాళ్ళు మొక్కిన విషం మార్చిపోయావా పైడిమడుగు బ్రిడ్జి శాంక్షన్ కొరకు ఎన్ని సార్లు రత్నాకర్ రావు వెంట పడి కాళ్ళు మొక్కినప్పుడు దీనికి మీ బావ వెంకటేశ్వర్ రావుతో సిఫారసు చేయించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఖాదీ బోర్డులో, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటిలలో మీరు, మీ అనుచరుల చేసు_న్న అవినీతి అరాచాకాలపై నిరంతరం నిలదీస్తూ కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు. ఆయా మున్సిపాలిటిలలో ఇళ్ళు కడుతున్న భవన యాజమానుల నుండి మీరు, మీ అనుచరులు కోట్లాది రూ.లు లూటీ చేస్తున్న విషయం నిజం కాదా, కోరుట్ల పట్టణంలో వేర్వేరు సర్వే నెంబర్‌లు చూపిస్తూ మీరు మీ అనుచరులు ప్రభుత్వ భూములు అమ్ముకున్న విషయాలు నిజం కాదా? మీరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏడు కోట్ల రూ.లకు అమ్ముడు పోయిన విషయం నిజం కాదా? మిమ్మల్ని అప్పటి టిఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ సస్పెండ్ చేసిన విషయం నిజం కాదా? అతి సామాన్య సారా కాంట్రాక్టర్ నుండి వచ్చిన మీకు వేల కోట్ల ఆస్తులు ఎక్కడివి? వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి విచక్షణ జ్ఞానం కొల్పొయి ఏం మాట్లాడుతున్నావో మొదలు తెలుసుకో మొదట అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, సీనియర్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హాఫీజ్, దుర్గం శేఖర్, బెజ్జారపు రాజు, గంగోని క్రాంతి, చింతకింది శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామరావుకి భారతరత్న బిరుదు కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి

### -టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కమిటి కన్వీనర్ మానుక ప్రవీణ్‌కుమార్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, చలనచిత్ర నటుడు నందమూరి తారక రామరావు 27వ వర్ధంతి సందర్భంగా మల్లా పూర్ మండల కేంద్రంలో టిడిపి నియోజక వర్గ ప్రోగ్రాం కమిటి కన్వీనర్ మానుక ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్‌కి భారతరత్న బిరుదు కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలుగు ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన పథకాలు రెండు రూ.లకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, పక్క గృహ నిర్మాణ పథకం, మహిళలకు ఆస్థిలో సమాన హక్కు, రైతులకు స్లాబ్‌పై కరెంట్ ఇచ్చి తెలుగు ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రాబోయే రోజుల్లో ఉభయ రాష్ట్రాలలో టిడిపి ఆధికారంలోకి వస్తుందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు నారా చంద్రబాబు చేపట్టి తెలుగు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారాని, తెలంగాణ రాష్ట్రంలో కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో టిడిపి ఆధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మల్లాపూర్ మండలాధ్యక్షుడు ఎండి షాదుల్లా, ప్రదాన కార్యదర్శి కాకర్లమాధవరెడ్డి, రాజలింగం, వెంకటేశం, రంజిత్, రాజేష్, సాగర్, రాజగణేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ వినతి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యుత్ (ఎసిడి) చార్జీలు పెంపుదల విషయమై నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ చార్జీల పెంపుతో బలహీన వర్గాలకు ఆర్థిక భారం పడుతుందని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద, మధ్య తరగతి ప్రజలు అన్ని చార్జీల పెంపుతో నానా ఇబ్బందులకు గురవుతున్నారాని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమంగా ఉన్నారాని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి పేదలకు భారం కలగకుంఆ చూడాలని అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సెల్ మండలాధ్యక్షుడు నేరేళ్ళ శ్రీనివాస్, నాయకులు పసుల సుమన్, జరుపుల రాజు, నరేష్, లక్ష్మినారాయణ, శ్రీకాంత్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్ బాధితులను పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని కొనరావుపేట గ్రామానికి చెందిన ఇరువురు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురి కాగా వారిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి నాయకుడు జువ్వాడి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. కాగా గ్రామానికి చెందిన దొంగిసారపు శంకర్, విలాసాగర్ జ్యోతికిరణ్ ప్రమాదానికి గురై చికిత ్స పొందుతున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ ఆశయాలను సాధించాలి

**చింతపల్లి,18జనవరి, ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ దివంగత నేత నందమూరి తారక రామారావు 28వ వర్థింతి సందర్భంగా టిడిపి జెండాను మాజి సర్పంచ్ కొమ్ము యాదయ్య ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని అనాధ వృధ్దుల అశ్రమంలో పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులకు అన్నగా, పేదవాళ్లకు అన్నదాతగా, అభిమానులు అశేష ప్రజల మనసులో ఆరాధ్య దైవంగా నిలిచారి కొనియాడారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్యాక్రమంలో ఆ టిడిపి నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్, యాచారం రవీందర్‌గౌడ్, ఉప ్రల రమేష్; జల్ద సత్యనారాయణ, కుకుడాల శ్రీను, యాదగిరి ,గిరి జగన్ చారి, ఉప సర్పంచ్ జంగయ్య, వనం యాదగిరి, కొండమీది భిక్షం, తదితరులు పాల్గొన్నారు. ,

## రామడుగులో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

**రామడుగు ప్రభాతవార్త:**

దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తాతరకరామరావు వర్దంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జ్ జనగం అంజయ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1982 లో తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఆవిర్భవించి తొమ్మిది నెలల కాలంలోనే చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. నిరుపేదలు రెండు పూటలా కడుపునిండా బోజనం చేయాలనే ఉద్దేశంతో రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్నితెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షులు అమిరిశెట్టి సుధాకర్, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు పురెల్లా గోపాల్, గంటె మునిందర్, మనోజ్, వెంకటేష్, శ్రీకాంత్, కిషన్, కాంతయ్య, తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మల బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం ఉగ్గు పూజార్ల మంత్ర చరణల మధ్య శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మల నాగవెల్లి పట్నాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పండుగను పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. లాలపల్లి గ్రామ ప్రజలతోపాటు చుట్టూ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై నాగవెల్లి పట్నాన్ని తిలకించారు. ప్రజలు పాడిపంటలతో ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని శ్రీ మల్లి కార్జున స్వామి కేతమ్మ ప్రత్యేక పూజలు చేసి మొక్కుల్ని చెల్లించుకున్నారు. సర్పంచి సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్‌రెడ్డి శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, టిఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి, బిజెపి నాయకుడు సురేష్‌రెడ్డి, ఎలిగేడు సర్పంచి బూర్ల సింధుజ, నాగవెల్లి పట్టణాలకు హాజరై మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి, వెంకటరెడ్డి, పెద్దకుమార్, రాజేశ్వర్‌రెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, కిషన్‌రెడ్డిలతో పాటు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీవో 317 బాధితులకు న్యాయం చేయాలి

### బాధితులకు న్యాయం చేయాలి
### డిఏలతో పాటు పిఆర్సీ బకాయిలను మంజూరు చేయాలి
### డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఉపాధ్యాయుల బదిలీల్లో జివో 317 బాధితులకు న్యాయం చేయాలని డెమోక్రెటిక్ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నరేంధర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం రాంరెడ్డి, నరేంధర్‌లు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ నిలిపి ఉంచిన 13 జిల్లాల స్పౌజ్ కేసులను పరిష్కరించాలన్నారు. బదిలీల్లో జీవో 317 వారికి పాత స్టేషన్ సర్వీస్ పరిగణనలోకి తీసుకొని బదిలీలు చేపట్టాలని కోరారు. జివో 317 వల్ల జిల్లా అలాట్మెంట్ విషయంలో అందరికీ ఒకేసారి జిల్లాలు అలాట్ కాబడ్డాయని, జిల్లా మారినంత మాత్రాన వారికి అన్యాయం జరగకూడదన్నారు. అందరికీ ఒకే విధంగా ఉండాలంటే పాత స్టేషన్ సర్వీసులు పరిగణలోకి తీసుకొని బదిలీలు చేపట్టాలని రాంరెడ్డి, నరేంధర్‌లు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పండిట్, పీఈటీల అబ్గేడేషన్ చేపట్టా లన్నారు. సిపిఎస్‌ను వెంటనే రద్దు పరచి, ఓపిఎస్‌ను ప్రవేశపెట్టాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన 3డిఏలతో పాటు పిఆర్సీ బకాయిలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పిఆర్సీ కమిటీని వెంటనే నియమించాలని డిటీఎఫ్ నేతలు ఎన్నం రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేంధర్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## యూత్ క్రీడాకారులకు క్రికెట్ కిట్టు పంపిణీ చేసిన బొద్దుల

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**



సుల్తానాబాద్ మండలంలోని రేగడిమద్దికుంట గ్రామానికి చెందిన యూత్ క్లబ్ సభ్యులకు జూలపల్లి జడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్‌ను యూత్ క్లబ్ సభ్యులు కోరగా వెంటనే స్పందించిన బొద్దుల లక్ష్మణ్ సూచన మేరకు క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శి దండే వెంకన్నపటేల్, చాతల్ల కాంతయ్య, యూత్ జిల్లా అధ్యక్షుడు బొద్దుల సాయినాథ్, యూత్ క్లబ్ సభ్యులు వసీం, మల్లికార్జున్, రోహిత్, ఆసిఫ్, సోయబ్, అరవింద్, అనిల్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు కాల్వశ్రీరాంపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షు డు గొడుగు రాజకొమురయ్య, సింగిల్విండో చైర్మన్ చదువు రామ చంద్రారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి, టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు డొంకెన మొగిలి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు సుంకం మల్లారెడ్డి, బండ రవీందర్‌రెడ్డి, పుప్పాల నాగార్జున రావు, మంద వెంకన్న, ఆడేపు రాజు, గోనే శ్యామ్, బుర్ర సదానందం, దాసరి రమేష్, కొనుకటి మల్లారెడ్డి, కదురు సతీష్, జిన్నా రామచంద్రారెడ్డి, మేడుదుల రాజకుమార్, నూనేటి కుమార్, కూకట్ల నవీన్, గొడుగు మల్లయ్య, వెన్నెల సదానందం, తదితరులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు.

## నేడు వీర్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రేమేడియేషన్ మేషర్స్ కింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా నేడు ఉదయం 9గంటలకు వీర్లపల్లి గ్రామంలో సింరగేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వీర్లపల్లి గ్రామానికి సంబంధించి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సింగరేణి వైద్యులు అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా గాయత్రి జప యజ్ఞం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణ స్థానిక ఎల్‌జి గార్డెన్ కళ్యాణ మండపంలో, పుష్య మాస, బహుళ ఏకాదశి పురస్కరించుకొని, సత్సంగం గాయత్రి జపయజ్ఞం, సత్యనారాయణ పూజ, తీర్థప్రసాదాలు అన్న ప్రసాదాలు భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కన్నె స్వామి, శివ, రాహుల్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈనాటి కార్యక్రమంలో కొక్కుల రమేష్, తవుటు రాంచంద్రం, కళ్యాణ్, రవిచంద్ర, విశ్వకర్మ సత్సంగ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా ఆవుల సత్యం యాదవ్ నియామకం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**




అఖిల భారత యాదవ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలానికి చెందిన ఆవుల సత్యం యాదవ్‌ను నియమిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో బుధవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీగా ఆవుల సత్యంను నియమించి, నియామక పత్రాన్ని అందించారు. ఆవుల సత్యం మాట్లాడుతూ నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

భీమ్ ఆర్మీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో వేముల రోహిత్ వర్ధంతి సభకు వచ్చిన భీమ్ ఆర్మీ చీఫ్, అడ్వకేట్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌కు ఘనంగా స్వాగతం పలికి వారి చేతుల మీదుగా తెలంగాణ భీమ్ ఆర్మీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్, భీమ్ ఆర్మీ స్టేట్ చీఫ్ సెక్రటరీ వాసాల శ్రీనివాస్, స్వేరో, భీమ్ ఆర్మీ యూత్ అధ్యక్షులు పాతరపల్లి శేఖర్, కనకం లక్ష్మణ్, భీమ్ ఆర్మీ రాష్ట నాయకులున్నారు.

# రైతులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

మొదటి పేజీ తరువాయి

జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఆమె గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఫార్మ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆధునిక పద్ధతులను అవలంభిస్తూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని, వ్యవసాయ భూమికి సోలార్ సెట్ బిగించుకుని నిర ంతరం విద్యుత్ పొందవచ్చున్నారు. కరెంట్ కోతలు, కరెంట్ సమయంతో సంబంధం లేకుండా నిరంతరం నీరు అందుబాటులో ఉండడంతో వ్యవసాయ పనులను సమయానుకూలంగా చేసుకోవచ్చని నీటి పారుదలకు డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకుని మొక్కలకు కావాల్సినంత నీటిని అందించడంతో నీటి వృధాను అరికట్టడమే కాకుండా కలుపు నివారణ, ఎరువులను నేరుగా మొక్కలకే డ్రిప్ సిస్టమ్ ద్వారా అందిస్తూ మెరుగైన దిగుబడులు సాధించవచ్చున్నారు.



వ్యవసాయ భూముల్లో రైతులు భూసార పరీక్షలు చేయించుకుని రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి విస్తారంగా సేంద్రీయ, పశువుల ఎరువులను విస్తారంగా వాడాలని తద్వారా భూమిలో పంటల ఎదుగుదలకు కావాల్సిన పోషకాలు లభిస్తాయని, దీంతో రైతులకు రసాయన ఎరువుల ఖర్చు తగ్గి లాభాలు పొందవచ్చున్నారు. అందరూ ఒకే రకమైన పంటలను సాగు చేయకుండా మంచి డిమాండ్ ఉన్న విభిన్న రకాల పంటలను సాగు చేస్తే వ్యవసాయ భూముల్లో పంట మార్పిడి జరిగి భూసారం పెరిగి అధిక దిగుబడులు పొందడం వలన రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. రైతు సేద్యంలో ఖర్చులు తగ్గి ఆదాయం పెరిగే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రాఘ వేందర్‌యాదవ్ మాట్లాడుతూ ప్రభు త్వంరైతులకు అందించే సంక్షేమ పథకాలతో పాటు వ్యవసాయ పరికరాలు, డ్రిప్ సిస్టమ్, నెట్ షెడ్లు, పాలిహౌసులు తదితర పరికరాలకు సబ్సిడీ రూపంలో రైతులకు అందించడం వలన నూతన విధానాలతో రైతులు పంటలను సాగు చేసి అధిక దిగుబడులు సాధిస్తారని, ప్రభుత్వం పేద మధ్య తరగతి వర్గాలను గుర్తించి వారకి సహాయ స హకారాలు అంది చాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ అగ్రిఇన్నోవేటివ్ రీసెర్చ్ సంస్థ సభ్యులు ఎర్ర శివరాజు, పగడాల నాగయ్య, ఆంజనేయులు, ఎండి షబ్బీర్ హుస్సేన్, విజేందర్, చెరుకు శివగౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు విషం మీకు మందులా... ఫార్మా కంపెనీ వద్దే వద్దు

ఇల్లులేని పేదలందరికీ స్థలం ఇచ్చి, రూ.10లక్షలు ఇవ్వాలి

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య




**వలిగొండ ప్రభాతవార్త:**

ఇల్లులేని పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని టేకులసోమారం గ్రామంలోని ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్క్ షాప్ జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా జి.నాగయ్య పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకు పేదల సంఖ్య పెద్ద ఎత్తున పెరుగుతున్నదని ఆకలి, దరిద్రం, పౌష్టిక ఆహారలోపం, మహిళల్లో రక్తహీనత కొనసాగుతున్నదని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపి అధికారంలో వచ్చినంక కుబేర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని దేశ సంపద మొత్తం కూడా ఒక్క శాతంగా ఉన్న పెట్టుబడిదారుల దగ్గరికి పోగౌతుందని, ఎనిమిది సంవత్సరాల మోడి పాలనలో అంబానీ, అదాని ఆస్తులు పెద్ద ఎత్తున పెరిగాయని అన్నారు. రోజురోజుకు నిరుద్యోగులు పెరిగి ఉద్యోగాలు లేక యువతీ, యువకులు మరోపక్క రైతులకు గిట్టుబాటు ధరలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. వ్యవసాయ కార్మికుల సంఖ్య దేశవ్యాప్తంగా పెరుగుతన్నది కానీ వారికి సరైన ఉపాధి లేదని అన్నారు. విద్యా, వైద్యం పేదలు అందుకునే పరిస్థితి లేదని ఇప్పిటికైనా పాలకులు ప్రభుత్వ విద్య, వైద్యానికి తగిన నిధులు కేటాయించి పేదలందరికీ ఉచిత విద్యా, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, గంగాదేవి సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, సలూరి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, గుంటోజి శ్రీనివాస్‌చారి, కూకుట్ల చొక్కాకుమారి, మండల కార్యదర్శి కాల్కూరి రామచంద్రం, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, బొజ్జ బాలయ్య, కొండాపురం యాదగిరి, సిల్వేర్ ఎల్లయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, మెతుకు అంజయ్య, బోయ యాదయ్య, పిట్ట రాములు, మానే సాలయ్య, బొల్లెపల్లి కిషన్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు భీమనబోయిన జంగయ్య, రేపాక ముత్యాలు, మధ్యల శంకరయ్య, దండం నర్సిరెడ్డి, చేగురి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటి సభ్యులు

**నల్లగొండ కల్చరల్,18జనవరి,ప్రభాతవార్త:**

ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటి సభ్యులు ఇందిరా శోభన్, డాక్టర్ దిడ్డి సుదాకర్, శోభన్‌బాబు, భూక్యా, బుర్ర రాముగౌడ్, డాక్టర్ అన్సారీలు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యటనగురించి చర్చించారు. అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ తాను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నకంటివెలుగు కార్యక్రమంలో పాల్గొనడానికి మాత్రమే వచ్చానని పర్యటనలో ఎలాంటి రాజకీయ ఉద్దేశ్యాలు లేవని అధికారిక కార్యక్రమంగా వచ్చానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు

..జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే, జెడ్‌పి చైర్మన్

**నల్లగొండఅర్బన్,18జనవరి,ప్రభాతవార్త:**



బుధవారం ఖమ్మంలో నిర్వహిస్తున్న భారత రాష్ట్ర సమితి బహిరంగ సభకు నల్లగొండ పట్టణంనుండి స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలిని ఎమ్మెల్యే జెడ్‌పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఎంపిపిలు కరీంపాషా, నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీర పంకజ్ యాదవ్, కటికం సత్తయ్య గౌడ్ , బోయపల్లి కృష్ణారెడ్డి, సుకంరి మల్లేష్‌గౌడ్, బొర్ర సుదాకర్, మలే శరణ్యరెడ్డి,బకరం వెంకన్న, మైనం శ్రీనివాస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశం

### నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

**త్రిపురారం,18జనవరి,ప్రభాతవార్త:**

పల్లెల,సత్వర సమగ్రామభివృద్ధి కి ప్రభుత్వం వివిద పథకాలపై అందిస్తున్ననిధులను సక్రమ వినియోగానికి ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను చేరుకోవాలని,మిర్యాలగూడ డివిజనల్ పంచాయితి అధికారి డి.ప్రతాప్ నాయక్ అన్నారు బుధవారం మండల



పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూరు శాతం ఇంటి ,ఆస్థిపన్నులు వసూలు చేయడంతో పాటు దినసరి పారిశుధ్య నివేదికను సకాలంలో పూర్తి చేయాలని ,గ్రామీణ వన నర్సరీలలో నాణ్యమైన మట్టితో బ్యాగ్ ఫిల్లింగ్ చేయాలని అన్నారు. ఈ నెల 19నుండి నిర్వహించే 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్యఆరోగ్య సిబ్బందికి సహరించడంతోపాటు వసతుల కల్పన చేయాలన్నారు. వర్మి కంపోస్టు తడిపొడి చెత్తలను వేరుచేయడంతో పాటు వన నర్సరీల నిర్వహాణ ,పల్లెప్రగతి , పనులతోపాటు విద్యుత్ బిల్లులు చెల్లింపు పంచాయితీ వేతనాలతో పాటు సిబ్బంది వేతనాలను సకాలంలో చెలించాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు ప్రతి రోజు నిరేశిత ప్రణాళిక ప్రకారం గ్రామంలో పారిశుద్యం తాగునీటి సరఫరా,తదితర విధులపట్ల నిర్లక్ష్యం వహించవద్దని, అలసత్వం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపివో దూపాటి బిక్షం రాజు,పంచాయితి కార్యదర్శులు ఎస్‌కె. జాఫర్,ఆర్. వెంకటేశ్వర్లు, రమేష్, అవినాస్ ప్రసాద్, రాధికా

## ఖమ్మం సభకు తరలిన గులాబి శ్రేణులు

**త్రిపురారం,18జనవరి,ప్రభాతవార్త:**



భారతరాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు భారీగా తరలి వెళ్లారు.ఖమ్మంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆవిర్భావ సభకు మండల నాయకత్వం పార్టీ శ్రేణులను సమీకరించి మండలంలో ర్యాలి నిర్వహించారు. ˇ సభకు తరలివెళ్లిన పార్టీ నాయకుల వాహన సేనిని నిడమనూరు ఏఎంసి చైరమన్ చంద్రారెడ్డి జెండా ఊపి ప్రాంరంభించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వె ంటాచారి,సర్పంచ్‌లు కలగాని శ్రవణ్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, డైరెకటన దైద రవి, నాయకులు రామచంద్రయ్య, జానయన, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.